




# విజయభాను

విశాఖపట్నం, గురువారం 06-07-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 294 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## పూర్తి సహకారంతోనే అభివృద్ధి



### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అనంతపురం: ఒకప్పుడు దయ్యాలు కూడ ఫించన్లు తీసుకొనేవి..అదీ కాంగ్రెస్ పాలన ప్రభావం. మన పాలనలో దయ్యాలు లేవు. అయితే మళ్ళీ ఆ దుర్మార్గులు వస్తే మాత్రం మళ్ళీ దయ్యాలు వస్తాయని ఏపీ సిఎం చంద్రబాబునాయుడు సంచలనవ్యాఖ్యలు చేశారు. మీ దగ్గర నుండి నేను కోరుకొనేది ఒక్కటే నాకు పూర్తి సహకారమన్నారాయన. బుదవారం నాడు అనంతపురం జిల్లా ముక్తాపూర్‌లో జరిగిన నిర్వహించిన కార్యక్రమంలో బాబు పాల్గొన్నారు. సంక్షేమ పథకాల్లో భాగంగా ప్రతి లబ్దిదారుడు బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు వేశామన్నారు.

అయితే ఇందులో అక్రమాలుచోటుచేసుకోకుండా ఆధార్ కార్డును కూడ అనుసంధానం చేశామన్నారు. సంక్షేమ పథకాలు పక్కదారి పట్టే అవకాశమే లేదన్నారు. డ్వాక్రా మహిళలకు, వృద్దులకు ఫించన్లు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. లబ్దిదారుడికే నేరుగా డబ్బులు అందేలా చర్యలు తీసుకొన్నామన్నారు.

గర్భిణీలకు ఎన్టీఆర్ కిట్, బసవతారకం కిట్ లను అందిస్తున్నట్టు చెప్పారు. ఎవరైనా చనిపోతే మహప్రస్థానం పేరుతో వాహనాన్ని సమకూర్చి అంత్యక్రియలకు కూడ సహయాన్ని అందిస్తున్నట్టు చెరప్పారు. అన్నింటిని ఉపయోగించుకొంటూ అభ్రుద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆయన సూచించారు.

### వాస్తు పండితుల సూచనల మేరకు ఏపీ సచివాలయానికి ఐదోగేటు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో వాస్తు మార్పులు చేస్తున్నారు. వాస్తు నిపుణుల సూచనల మేరకు సచివాలయంలో మార్పులు చేర్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వాస్తు పండితుల సూచనల మేరకు పలు మార్పులను చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో వాస్తు మార్పులు చేయాలని కొంత కాలంగా వాస్తు నిపుణులు సూచించారు.అయితే ఈ సూచన మార్పులకు సర్కార్ శ్రీకారం చుట్టింది. సచివాలయంలోని 4, 5 బ్లాక్ లలో మరో గేటును ఏర్పాటు చేయలని నిపుణులు సూచించారు. ఈ గేటు నిర్మాణం కోసం ప్రహరీ గోడను కూల్చివేశారు. 5వ, గేటు కూడ ఉండాలని వాస్తు పండితులు సూచించారు.ఈ మేరకు వాస్తు మార్పులు చేస్తున్నారు. మరోవైపు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాస్తునిపుణుల సూచనల మేరకు రెండవ గేట్ నుండి సచివాలయానికి వెళ్తున్నారు. గతంలో ఆయన ఒకటో నెంబర్ నుండి సచివాలయానికి వెళ్ళేవారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాన్వాయ్ కోసం మంత్రుల బ్లాక్ ల వెనుక ఉన్న రహదారిని ఎమర్జెన్సీ రహదారిగా మార్చి వేశారు. ఆ రహదారిలో ఎలాంటి వాహనాలు పెట్టరాదని ఆదే శాలు జారీచేశారు. ఇప్పటికే మంత్రుల

## మోదీకి ఆత్మీయ స్వాగతం

- భారత ప్రజలకు అందుతున్న గౌరవం

- ఇండియా ఫర్ ఇజ్రాయెల్, ఇజ్రాయెల్ ఫర్ ఇండియా

ప్రధానమంత్రి నరేంద్రమోదీ

భారత పర్యటన మధురమైన జ్ఞాపకం - రూవెన్



జెరూసలెం: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా బుధవారం ఆ దేశాధ్యక్షుడు రూవెన్ రవ్లిన్‌తో మోదీ సమావేశమయ్యారు. అధ్యక్ష భవనానికి చేరుకున్న మోదీని.. రూవెన్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని స్వాగతం పలికారు. రూవెన్ ప్రొటోకాల్‌ను పక్కనబెట్టి మరీ.. హృదయ పూర్వకంగా నన్ను స్వాగతించారు. భారత ప్రజలకు అందుతున్న గౌరవానికి ఇదే నిదర్శనం అని మోదీ ట్వీట్ చేశారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇరు దేశాల మధ్య బంధం ఐ ఫర్ ఐ అన్నారు. అంటే.. ఇండియా ఫర్ ఇజ్రాయెల్, ఇజ్రాయెల్ ఫర్ ఇండియా అని చెప్పుకొచ్చారు. ఇజ్రాయెల్ అధ్యక్షుడిని కలవడం గొప్పగా భావిస్తున్నానని చెప్పారు. అనంతరం రూవెన్ మాట్లాడుతూ.. భారత్‌లో తన పర్యటనను ఎన్నడూ మర్చిపోలేనని, అదో మధురమైన జ్ఞాపకమని అన్నారు. అనంతరం ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. ప్రధాని మోదీ తరువాయి 2లో

## 13 జిల్లాల ఏసీబీ అధికారులతో డీజీ సమావేశం

విజయవాడ: అవినీతి నిరోదక శాఖకు చెందిన 13 జిల్లాల అధికారులతో ఆశాఖ డైరెక్టర్ జనరల్(డీజీ) బుధవారం విజయవాడలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా అవినీతి అధికారుల జాబితాను ఆయన తెప్పించుకుని పరిశీలించారు.

అలాగే అవినీతి ఉద్యోగులను ఏరేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఏసీబీ గురించి ప్రజల్లో అవగాహన, ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## మమతా బెనర్జీకి షాక్..!

### భాజపాలోకి ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు?



కోల్‌కతా: రాష్ట్రపతి ఎన్నికల వేళ తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీకి షాకిచ్చారు త్రిపుర రాష్ట్రానికి చెందిన ఆరుగురు తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఇప్పటికే మమత మద్దతు ప్రకటించిన విపక్షాల అభ్యర్థి మీరాకుమార్‌కు ఓటేయడానికి నిరాకరించిన వారు.. త్వరలో భాజపాలో చేరేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు గురువారం అసోంలోని గువహటిలో జరిగే ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి రామ్‌నాథ్ కోవింద్ సభకు హాజరు కానున్నారు. త్రిపురలో అధికారంలో ఉన్న సీపీఎం మద్దతిచ్చిన విపక్షాల అభ్యర్థి మీరా కుమార్‌కు తాము ఓటేసేది లేదని ఆరుగురు ఎమ్మెల్యేలు ఇటీవల స్పష్టంచేశారు. విపక్షాల తరువాయి 2లో

## విధులకు గైర్హాజరైన వైద్యులపై క్రిమినల్ కేసులు



### ఏజెన్సీలో వైద్య ఆరోగ్య పరిస్థితులపై కలెక్టర్ ఆరా

విశాఖపట్నం: ఏజెన్సీలో విధులకు గైర్హాజరైన వైద్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలని, వారి జీతాన్ని కూడా రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జి.కె.వీధి, చింతపల్లి మండలాల్లో పర్యటించి వైద్య ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. జి.కె.వీధి మంలం సీలేరు, ధారకొండ, సప్పర్ల, జి.కె.వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేస్తూ వైద్యాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీలో వైద్యుల విధులను పర్యవేక్షించేందుకు మోనటిరింగ్ సెల్‌ను ఏర్పాటు చేయాలని ఐటిడిఎ పిఓకు సూచించారు. వైద్యుల సమాచారాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల ద్వారా తెలుసుకోవాలని, వైద్యశాఖపై ఆధారపడకూడదని కలెక్టర్ చెప్పారు. ఏజెన్సీల్లో అన్ని పిహెచ్‌సీల్లో అంబులెన్స్‌లు అందుబాటులో వుంచాలని, నిర్లక్ష్యం చేయకుండా అంబులెన్సులు తిరిగేలా చూడాలని అన్నారు. ఆసుపత్రుల అభివృద్ధి నిధుల నుండి రూ.10వేలను అత్యవసర అధికార ఖర్చులకు వైద్యాధికారి నియంత్రణలో వుంచేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

సీలేరు ప్రభుత్వ బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. వంటగదుల్లో సామగ్రిని మెనూను పరిశీలించి, ఆహారాన్ని రుచి చూశారు.

నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, గుడ్లు నాణ్యమైన వాటిని సరఫరా చేయాలని కాంట్రాక్టరుకు సూచించారు.

సీలేరులో యూనియన్ బ్యాంకును సందర్శించి డ్వాక్రా రుణాలు, వ్యవసాయ, ట్రైకార్ రుణాలపై లబ్ధిదారులను ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలకు ఇచ్చే రుణాలు సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూడాలని బ్యాంకర్లకు ఆదేశించారు.

అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ఏజెన్సీలో అన్ని గ్రామాల్లో ఐఆర్ఎస్ మొదటి రౌండ్ పిచకారీ పూర్తయిందని, రెండవ రౌండ్ ఈనెల 15నుండి చేస్తామని అన్నారు. పిహెచ్‌సి సబ్ సెంటర్లలో మందులు సిద్ధంగా వున్నాయని, ఆశాల వద్ద కిట్లు కూడా వున్నాయని, వ్యాధులపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.


ఏజెన్సీలో తాగునీటికి రహదారులకు కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని, పిఎంజిఎస్‌వై క్రింద 21 రోడ్లకు త్వరలో అటవీ క్లియరెన్సు రానున్నదని అన్నారు. 300 హెబిటేషన్లలో నీటి వనరులు లేవని, ఇఎపి క్రింద 200 కోట్లతో డిపిఆర్ తయారు చేస్తున్నామన్నారు. కలెక్టర్ వెంట పిఓ రవిపటాన్‌శెట్టి, డిఎంహెచ్‌ఒ డా.ఉమాసుందరి, అదనపు వైద్యాధికారి, తహశీల్దారు, ఎంపీడీవో తదితరులు హాజరైనారు.



## ఉపరాష్ట్రపతి రేసులో పలువురు ప్రముఖులు...

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పలుపేర్లు చక్కర్లు కొడుతున్నాయి. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు మాత్రమే ఓట్లు వేస్తారు కాబట్టి ఎన్డీయే అభ్యర్థే విజయం సాధిస్తారు. పోటీ ఉన్నా నామమాత్రమే. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి ఎవరిని బరిలో దింపనుందని ఆసక్తి కలిగిస్తోంది. రాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించే విషయంలో ఎన్డీయే చివరి వరకూ గుట్టు పాటించి అనూహ్యంగా బీహార్ గవర్నర్ రామ్‌నాథ్ కోవింద్‌ను బరిలోకి దింపింది. ఇదే తరహాలో ఉప రాష్ట్రపతి అభ్యర్థిని కూడా సొంత పార్టీ నుంచి ఎంపిక చేయాలని బీజేపీ యోచిస్తున్నట్లు సమాచారం. ఆగస్టు 5న ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 18 నామినేషన్ దాఖలుకు చివరి తేదీ. ఒడిశా గవర్నర్ ఎస్‌సీ జమీర్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఈయనను ఉపరాష్ట్రపతిని చేస్తే ఈశాన్య రాష్ట్రాల్లో పట్టు మరింత పెరుగుతుంది. కేంద్రమంత్రి, బీజేపీ సీనియర్ నేత అహ్లూవాలియా కూడా రేసులో ఉన్నారు. జార్ఖండ్ గవర్నర్ ద్రౌపతి ముర్మూ పేరును కూడా బీజేపీ అధిష్టానం పరిశీలిస్తోంది.

### జీఎస్‌టీపై సూపర్‌స్టార్ రజనీకాంత్ స్పందన



చెన్నై : వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)పై ఎట్టకేలకు సూపర్‌స్టార్ రజనీకాంత్ స్పందించారు. ఇప్పటికే జీఎస్‌టీ ప్రభావంతో తమిళనాడులో 1,100 థియేటర్లు మూతపడ్డాయి. తమిళ సినీ పరిశ్రమ ఏకమై ఆందోళన చేపడుతోంది. దీనిపై ఇప్పటికే తరువాయి 2లో






### టేకిట్ ఈజీ



అభ్యర్థుల అభివృద్ధి పనులేనా... ఎన్నికలకు ఖర్చుపెట్టే స్థోమత కూడా లెక్కేస్తారా సార్ !!

## పళనిస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు!



చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామికి సుప్రీం కోర్టులో చుక్కెదురు అయింది. విశ్వాస పరీక్షలో గట్టెక్కేందుకు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్లు పళనిస్వా మిపై ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.

ఈ వ్యవహారం కాస్త ఇప్పుడు ఉన్నత న్యాయస్థానం చెంతకు చేరింది. అసెంబ్లీలో విశ్వాస పరీక్ష జరిగిన తీరును పరిశీలించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జయలలిత మరణానంతరం తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటు కోసం విశ్వాస పరీక్ష సమయంలో పన్నీర్‌సెల్వం, శశికళ,పళనిస్వామి వర్గాలు నడిపిన బేరసారాలు ఆలస్యంగా బయటపడ్డాయి.

ఒకానొద దశలో ఒక్కో ఎమ్మెల్యేకు నాలుగు కోట్లు ఇచ్చేందుకు కూడా శశికళ సిద్ధపడ్డట్లుగా తెలుస్తోంది.

ఓ జాతీయ ఛానల్ చేసిన స్టింగ్ ఆపరేషన్‌లో ఈ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. కాగా పళనిస్వామి బల పరీక్ష సందర్భంగా ఎమ్మెల్యేలకు భారీ ఎత్తున డబ్బు, బంగారం ఇచ్చినట్లు స్టింగ్ ఆపరేషన్‌లో బట్టబయలైన నేపథ్యంలో ప్రభుత్వాన్ని రద్దు చేయాల ప్రతిపక్ష డీఎంకే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

# వైన్ షాపును తొలగించాలని మహిళల ధర్నా



ఆలమూరు : మండల కేంద్రం, ఆలమూరులో ఎర్రకాలనీ సమీపంలో ఏర్పాటు చేస్తున్న వైన్ షాపును తొలగించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మహిళలు ధర్నా నిర్వహించారు. సుమారు 200 మంది కుటుంబీకులు ఈ కాలనీలో జీవనం సాగిస్తున్నారు. ఈ మధ్యం షాపు పెట్టడం వలన మద్యం సేవించి మహిళలపై దుర్భాషలాడుతూ అసభ్యకరంగా ప్రవర్తించుచున్నారని, వెంటనే షాపును తొలగించాలని ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంకు, ఎక్సైజ్ సి.ఐ.కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అధికారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎమ్ఎస్ ప్రతినిధులు గెద్దాడ సూరిబాబు, మెల్లెం రాముడు, ఆనంద్, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# దోమలపై అప్రమత్తంగా ఉండాలి

## జి.వి.ఎం.సి. జోన్-4 కమిషనర్ ఎస్. రమణమూర్తి



కంచరపాలెం : దోమలపై అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు శుభ్రంగా ఉంచడంతోనే అది సాధ్యమని జివిఎంసి జోన్-4 కమిషనర్ ఎస్. రమణమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు గ్రేటర్ విశాఖ 40వ వార్డు పరిధి జ్యోతినగర్ వద్దగల రామన్ స్కూల్‌లో బుధవారం ఉదయం విద్యార్థులకు దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, పరిసరాల ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని, నీరు నిల్వఉంటు దోమలు ఎలో వృద్ధి చెందుతాయో వివరించారు. అనంతరం విద్యార్థులు కరపత్రాలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో సహాయక వైద్యాధికారి మురళీమోహన్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు సిబ్బందికి శిక్షణ



మాకవరపాలెం ; ఈ ఏడాది నుంచి ఖరీప్ సీజన్‌లో వ్యవసాయశాఖ చేపట్టే ఈక్రాప్ బుకింగ్‌కు వెలుగు సిబ్బంది కూడా చేపడతారని మండల వ్యవసాయాధికారిణి హేమ చెప్పారు. బుధవారం స్థానిక వెలుగు భవనంలో సిబ్బందికి పంట నమోదుపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సిబ్బంది తక్కువగా ఉండడంతో పంటనమోదు ప్రక్రియ ఆలస్యమవుతుందని, దీంతో వెలుగు సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వెలుగు ఏపీఎమ్ జగన్, విస్తరణాధికారులు శేషునాయుడు, రామచంద్రరావు, ఎంపీఈఓలు జ్యోతి, భవాని, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దును వ్యతిరేకిస్తూ

# ఎస్.ఎఫ్.ఐ బంద్ విజయవంతం



విశాఖపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివో నెం 14 కు వ్యతిరేకిస్తూ విశాఖ నగరంలో ఉన్న 23 మున్సిపల్ పాఠశాలల్లోని ఎస్.ఎఫ్.ఐ బంద్ చేపట్టింది.

ఈ సందర్భంగా నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.జె. నాయుడు, కె. పృధ్వీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా నిర్ణయాలు తిసుకోని పేద విద్యార్థుల కడుపుకొడుతున్నారని మండిపడ్డారు. వెంటనే జివోని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. బంద్‌లో భాగంగా ఈనాడు దగ్గర ఎన్.ఎం.సి స్కూలు విద్యార్థులతో ర్యాలీ చేపట్టి నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ నుండి మొదలైన ర్యాలీ ఎమ్.ఆర్.ఓ ఆఫీస్‌కు చేరుకొని ఎమ్.ఆర్.ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నగరంలో పలుచోట్ల కంచరపాలెం, గాజువాక సెంటర్‌లో ర్యాలీలు నిర్వహించడం జరిగింది.

# పారా లీగల్ వాలంటీర్స్ నియామకానికి ఆహ్వానం

ఆలమూరు : పారా లీగల్ వాలంటీర్స్ నియామకానికి ఈ నెల 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చునని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ ఆలమూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎమ్. సుబ్బారావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కోర్టునకు, ప్రజలకు అనుసంధాన కర్తగా వ్యవహరించడానికి నియమించే ఈ పి.ఎల్.వి.లకు చట్టాలు గురించి అవగాహన కల్పించి, వాటి గురించి శిక్షణ ఇస్తారన్నారు. ఒక సంవత్సర కాలం వాలంటీర్లుగా పనిచేయడానికి కుతూహలంగల ఇంటర్మీడియట్ అర్హత వున్న ప్రభుత్వ, ప్రయివేటు రిటైర్డ్ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ఉద్యోగులు ఎవరైనా స్థానిక మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆఫీసునందు ఈ నెల 9వతేదీ లోగా బయోడేటాకు జతపరచి నేరుగా వచ్చి అందజేయవచ్చునని ఆయన వివరించారు. పారా లీగల్ వాలంటీర్స్‌గా మొత్తం 50 మంది అవసరమై యున్నదని ఆయన చెప్పారు.

# "ఎస్టీయు" డైరీ ఆవిష్కరణ

ఆలమూరు : స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో "రాష్ట్రోపాధ్యాయ సంఘం" డైరీని ఎంఈఓ ఐ.రాజేశ్వరరావు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు అవసరమైన వివరాలతోపాటు మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సమగ్ర సమాచారంతో డైరీని ప్రచురించిన స్థానిక ఎస్టీయు నాయకులను ఈ సందర్భంగా ఎంఈఓ రాజేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జి.ఎస్.చక్రవర్తి, అద్దరి శ్రీనివాసరావు, ఎన్.చంద్రరావు, బి.వెంకటేశ్వరరావు, జిల్లా ప్రతినిధులు ఎం.రాజగోపాల్, జి.ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కురుక్షేత్రం విజయవంతం చేయండి

వేపాడ : ఈనెల 7న అమరావతిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా గల మైదానంలో మాదిగ కురుక్షేత్రం మహాసభ జరుగనుందని దీనిని విజయవంతం చేయాలని ఎంఆర్ఫి మండల నాయకులు కోరారు. మందకృష్ణ మాదిగ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించబడునని మాదిగ కులస్తులను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మనకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రబుత్వ పరంగా పొందవలసిన రాయితీలను కల్పించకుండా అన్ని విధాలుగా మోసం చేస్తున్నారన్నారు. తమకు రావాల్సిన రాయితీలు పొందేందుకు జరుగుతున్న ఈ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఆర్పి నాయకులు కొమనాపల్లి ఏసుదాసు, కణితి సోమనాధం, కొమనాపల్లి రాము, కె.గురువులు తదితరులు పాల్గొన్నారు.

# జాకేరు సోంపురం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు

వేపాడ : మండలంలో గల జాకేరు సోంపురం గ్రామాలలో బుధవారం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో ముందుగా వీధులలో గల చెత్తను తొలగించిమురుగు కాలువలలోగల పూడికను తొలగించారు. క్లోరినేషన్ జల్లించి తీసిన పూడికను చెత్తను గ్రామానికి దూరంగా తరలించే ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా చేపట్టవలసిన చర్యలు వివరించారు. తప్పనిసరిగా వేడినీటినే త్రాగాలని, వేడి ఆహారపదార్థాలనే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు మురిపిండి గంగరాజు, బుద్ద అప్పలనాయుడు, పంచాయితీ విస్తరణాధికారి కర్రి ధర్మారావు, ఆర్‌డబ్ల్యుజెఇఇ కె.పైడిరాజు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బీరు ఆరోగ్య పానీయం అన్నది అపోహే

## డాక్టర్ టి.వి.చంద్రశేఖర్

పిఠాపురం : ఇటివల వార్తా పత్రికల్లో బీరు ఒక ఆరోగ్య పానీయం అని వచ్చిన వార్త కేవలం అపోహమాత్రమేనని ఇండియన్ మెడికల్ అసోషియేషన్ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ టి.వి.చంద్రశేఖర్, డా॥పి.ఎన్.రాజు స్పష్టం చేశారు. స్థానిక అన్నపూర్ణ తల్లి పిల్లల ఆసుపత్రిలో జనవిజ్ఞానవేదిక నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సదరు మత్తుపానీయాలందు ఎటువంటి ఆరోగ్యదాయ కమైన పోషకాలు లేవని పైగా దానిని సేవించడం వల్ల లివర్ చెడిపోయి సిర్రోసిస్ అనే వ్యాధి మరియు పాంక్రియాస్ పాడై మనిషికి ప్రాణాపా యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జనవిజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యాక్షుడు డా॥ ఎన్.సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు కె.అప్పారావు, యుటిఎఫ్ జిల్లా నాయకుడు ప్రసాద్‌బాబు, భవననిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యాక్షుడు కరణం విశ్వనాధం, సహృదయ మిత్రమండలి కన్వీనర్ సి.హెచ్.సతీష్ తదిత రులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన హెలికాప్టర్ శకలం లభ్యం

ఇటానగర్: మంగళవారం అదృశ్యమైన భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్ శకలాన్ని బుధవారం అరుణాచల్‌ప్రదేశ్ సమీపంలో అధికారులు గుర్తించారు. ఇందులో ఉన్న ముగ్గురు ప్రయాణికులకి సంబంధించి ఎటువంటి ఆచూకీ మాత్రం లభ్యం కాలేదు. వాళ్లు ప్రాణాలతో ఉన్నారా.. లేదా అనే విషయం తెలియడం లేదని రక్షణశాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని పపుమ్‌పరే జిల్లాలో గల సగలీకు సమీపాన ఈ హెలికాప్టర్ ప్రయాణం ప్రారంభించిన కొద్ది సమయానికే రాడార్‌తో సంబంధాలు కోల్పోయినట్లు రక్షణశాఖకు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సంబిత్‌ఘోష్ తెలిపారు.

సగలీ ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి ప్రయాణికులు చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు వైమానిక దళానికి చెందిన అడ్వాన్సెడ్ లైట్ హెలికాప్టర్(ఏఎల్‌హెచ్) మంగళవారం సగలీ బయలుదేరింది. ఆ సమయంలోనే హెలికాప్టర్ అదృశ్యమైంది.

మొదటి పేజీ తరువాయి

# మోదీకి ఆత్మీయ స్వాగతం

మూడు రోజుల పాటు ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ముంబయి పేలుళ్ల నుంచి ప్రాణాలతో బయటపడ్డ చిన్నారి మోషేను మోదీ కలవనున్నారు. ఆ తర్వాత భారత కమ్యూనిటీ సమావేశంలో ప్రసంగిస్తారు. ఇజ్రాయెల్ నుంచి మోదీ జర్మనీ వెళ్లనున్నారు. అక్కడ జులై 7, 8 తేదీల్లో జరిగే జీ 20 సదస్సులో పాల్గొంటారు.

ఈ సందర్భంగా 3 రోజుల పాటు పర్యటించనున్న మోదీ భద్రతకు ఇజ్రాయెల్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ఇందు కోసం సుశిక్షితులైన కమెండోలతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. భారత ప్రధాని ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో కింగ్ డేవిడ్ హోటల్‌లో బస చేస్తున్నారు. మోదీ ఇప్పుడు ఈ విశ్వంలోనే అత్యంత సురక్షితమైన భవన సముదాయంలో ఉన్నారు. ఆయన ఇక్కడ నిశ్చితంగా ఉంటారు. బాంబు దాడులు, రసాయన దాడులు తదితర అన్ని రకాల దాడుల నుంచి ఇది అత్యంత సురక్షితం అని భారత ప్రధాని భద్రతను పర్యవేక్షిస్తు షెల్డన్ రిట్జ్ పేర్కొన్నారు. మోదీ బృందం కోసం కింగ్ డేవిడ్ హోటల్‌లో 110 గదులను కేటాయించారు. మోదీ పర్యటన నేపథ్యంలో హోటల్ పరిసరాలన్నీ భారతీయతను సంతరించుకున్నాయి. మన సంప్రదాయాలకు అద్దం పట్టేలా.. భారత్‌లో ఎక్కువగా ప్రాచుర్యంలో ఉన్న పుష్పాలతో హోటల్ రూమ్‌లను అలంకరించారు. ప్రధాని కోసం భారతీయ వంటకాలను సిద్ధం చేయిస్తున్నారు. ప్రత్యేకంగా కొన్ని గుజరాతీ వంటకాలను రూపొందిస్తున్నారు. పూర్తి శాకాహారి అయిన మోదీ కోసం.. ఈ 3 రోజుల పాటు హోటల్ పరిసరాల్లో కోడిగుడ్ల వాసన కూడా రాకుండా జాగ్రత్త తీసుకుంటున్నట్లు రిట్జ్ తెలిపారు.

# జీఎస్‌టీపై సూపర్‌స్టార్ రజనీకాంత్ స్పందన

కమల్‌హాసన్ స్పందిస్తూ అమల్లోకి వచ్చిన జీఎస్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా తలైవా ట్విటర్ ద్వారా ఆయన అభిప్రాయాన్ని వెల్లడించారు. తమిళ చిత్ర పరిశ్రమలో లక్షలాది మంది ప్రజల గురించి ఆలోచించి మా విన్నపాన్ని పరిగణించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను అని ట్వీట్ చేశారు.

ఇటీవల దర్శకుడు, ఎల్ఎండీకే అధ్యక్షుడు టి.రాజేందర్ మాట్లాడుతూ.. జీఎస్టీపై రజనీకాంత్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. జీఎస్టీ విషయంలో కేంద్ర ప్రభుత్వం కేవలం ఉత్తరాదిపైనే దృష్టిసారిస్తోందని దక్షిణాది గురించి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మమతా బెనర్జీకి షాక్..!

అభ్యర్థికి మద్దతు ప్రకటించిన మమతకు ఇది మింగుడు పడని విషయం. ఈ క్రమంలో రామ్‌నాథ్‌కోవింద్‌కు తమ మద్దతు ప్రకటించారు. సభకు కూడా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో భాజపా వర్గాలతో సన్నిహితంగా మెలిగిన ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు త్వరలో భాజపా తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది. గతేడాది కాంగ్రెస్ నుంచి టీఎంసీలో చేరిన వీరు.. మరోసారి జంప్ చేసేందుకు సిద్ధమయ్యారు.

# మద్యం దుకాణాలు యథాతథం



కర్నూలు : మద్యం వ్యాపారుల నిరీక్షణకు ఫలితం దక్కింది. నగరపాలక సంస్థ, పురపాలికలు, మండల కేంద్రాల పరిధిలోని రహదారులను స్థానిక నిర్వహణ రహదారులు (మేజర్ డిస్ట్రిక్ రోడ్స్)గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు 28 జారీ చేసింది. జిల్లాలో 204 మద్యం దుకాణాలు, 43 బార్ల అనుమతులను కొత్తగా వ్యాపారులకు కేటాయించారు. అయితే జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల వెలుపలు వీటిని ఏర్పాటు చేసుకోవాలని, ఇతరత్రా నిబంధనలు పాటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో అనుమతులు పొందిన వ్యాపారులు బార్లు, మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకోవటం కష్టసాధ్యంగా మారింది. కొత్త ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు.పలు ప్రాంతాల్లో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతూ ఆందోళనలు, ధర్నాలు జరిగి ప్రతికూల పరిస్థితులు ఎదురవటం సమస్యగా మారింది. దీంతో నగర, పట్టణ ప్రాంతాల పరిధిలో ఉండే జాతీయ, రాష్ట్ర రహదారులను స్థానిక నిర్వహణ రహదారులుగా మార్చాలని కోరుతూ వ్యాపారులు దుకాణాలు, బార్లు ఏర్పాటు చేసుకోకుండా నిరీక్షిం చారు. చాలామంది వ్యాపారులు అనుమతులకు సంబంధించిన ధ్రువపత్రాలు పొందలేదు. ఈ మేరకు 1వ తేదీన జిల్లాలో మద్యం దుకాణం, బారు లేని పరిస్థితి నెలకొనటంతో మద్యం సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో అక్రమ మద్యం వ్యాపారం జోరందు కుంది. కొందరు వ్యాపారులు మాత్రం 2వ తేదీ నుంచి ఒక్కొక్కరు దుకా ణాలు ఏర్పాటు చేసుకోవటం మొదలుపెట్టారు. సోమవారం నాటికి జిల్లా వ్యాప్తంగా 62 మద్యం దుకా ణాలు, రెండు బార్లు ఏర్పాటు చేశారు. కర్నూలు, ఇతర అన్ని ప్రాంతాల్లో తక్కువ దుకాణాలు ఏర్పాటు కావటంతో మందుబాబుల రద్దీ నెలకొంది. దుకాణాలు ఏర్పాటు చేసిన ప్రతిచోటా రాకపోకలు స్తంభించిపోవటం తోడు పలు విధాలుగా వివా దాలు తలెత్తాయి. పోలీసులు దుకాణాల వద్ద పరిస్థితిని అదుపు చేయటం ఇబ్బందిగా మారింది.

అన్ని అంశాలను పరిగణలోకి తీసు కొన్న తాజా ఉత్తర్వులు ఇచ్చింది. జాతీయ రహదారులకు సంబంధించి ఎలాంటి మార్పు చేయలేదు.

ఈమేరకు జిల్లాలోని 44, 40 జాతీయ రహదారులకు 500 మీటర్ల లోపు ఉండే మద్యం దుకాణాలు, బార్లకు మాత్రం స్థానచలనం జరగనుంది. మిగిలిన ప్రదేశాల్లో ఉండే బార్లు, మద్యం దుకాణాలు యథా స్థానాల్లో కొనసాగించే వెసులుబాటు కలిగింది. జిల్లా'లో 44 (కర్నూలు-బెంగళూరు), 40 (కర్నూలు-కడప), 167 జాతీయ రహ దారులకు 500 మీటర్లలోపు మొత్తం 9 బార్లు, 67 మద్యం దుకాణాలు ఉన్నాయి.

# మహిళల ఆగ్రహ జ్వాల

చీరాల : అంగన్‌వాడీలు, నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాల ఏర్పాటుపై మంగళవారం మహిళా లోకం కన్నెర్రజేసింది. ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలివ్వడంతో వారంతా ఆందోళనకు దిగి అక్కడి మద్యం కేసులను, నీటి పీపాలను ధ్వంసం చేశారు. మార్టూరు, చీరాల, పొదిలి ప్రాంతాల్లో మంగళవారం పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మార్టూరులోని నాగ రాజుపల్లి రోడ్డులో నివాస ప్రాంతంలో మద్యం అమ్మకాలను నిర్వహించరాదని, భవన నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలంటూ ఆందో ళనకు దిగారు. స్థానిక సీతాదేవి నగర్‌కు వెళ్లే రోడ్డు వెంట ఏర్పాటుచేస్తున్న మద్యం దుకాణం వద్ద బైఠాయించి పనులను అడ్డుకుని, అక్కడ నిల్వ చేసిన మద్యం సీసాలను సత్వరం తరలించాలంటూ నినాదాలు చేశారు. పక్కనే అంగన్‌వాడీ కేంద్రం ఉంటే దుకాణం ఎలా ఏర్పాటుచేస్తారని ప్రశ్నించారు. పక్కా నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన డ్రమ్ముల్లోని నీటిని పడేసి, నిల్వాలుంచిన మద్యం పెట్టెలను బయట పడేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని మహిళలతో మాట్లాడారు. అమ్మకాలను నిలిపివేసి మద్యం పెట్టెలను తరలించారు. ఇక్కడ విద్యుత్తు చౌర్యం చేస్తూ దుకాణం నిర్మాణం చేపడుతుండడం విశేషం. ఓపీడీఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ బాషా, అంబేద్కర్ యూత్‌ఫోర్స్ నాయకుడు బెంజిమన్ మహిళా ఆందోళనకా రులకు మద్దతు పలికారు. దుకాణం ఏర్పాటు చేస్తున్న వారిని ప్రశ్నించేందుకు వచ్చిన మహిళలను నిర్వాహకులు బెదిరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. స్టేషన్‌లో కేసు పెట్టిస్తామంటూ వీడియోలో తమను చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై ఉన్నతాధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తున్నట్లు వారు చెప్పారు.

## వృద్ధులకు ఆసరా కోసమే
# జాతీయ వయోశ్రీ పథకం
### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం : నిరుపేదలైన వృద్ధులకు సహాయ జీవన పరికరాలను అందించాలనే ఉద్ధేశ్యంతోనే కేంద్ర ప్రభుత్వం జాతీయ వయోశ్రీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఈనెల 6వతేదీన నర్సీపట్నం, 7న పాడేరు, 8న అనకాపల్లి, 9న నక్కపల్లి, 11న చోడవరంలలో శిబిరాలను నిర్వహించనున్నామని, నిరుపేద సీనియర్ సిటిజన్లంతా ఈ శిబిరానికి హాజరు కావాలని కోరారు.


# సింహాద్రినాథుని దర్శించుకున్న ప్రముఖులు



సింహాచలం : సింహగిరిపై కొలువుతీరివున్న వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని ఎన్టీపిసి ప్రాజెక్ట్ ప్రముఖ అధికారి ఎం సిన్హా దంపతులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ అధికారి ఎండి మళ్ళీస్వరరావు తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదల ప్రకారం ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి ఎంవి కృష్ణమాచార్యులు, పర్యవేక్షకులు కృష్ణా రావులు వీరికి ఘన స్వాగతం పలికారు.

అర్చక స్వాములు పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత వీరు కప్ప స్థంభం ఆలింగనం చేసు కుని వేద నాదాల నడుమ బేడాప్రదక్షణ చేశారు. తరు వాత స్వామి వారికి తమ గోత్ర నామా లతో ప్రత్యేక పూజలు చేయిం చారు. దర్శన అనంతరం వేద పండితులు ఆశీర్వ చనం పలికారు. స్వామివారి శేషవస్త్రంతో సహాయ కార్య నిర్వాహణాధికారి సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## కెటిబి సంక్షేమ సేవా సంఘం దక్షిణ విభాగం అధ్యక్షులుగా
# మండలి శేషగిరిరావు ఎన్నిక



గాజువాక: విశాఖపట్నం గాజువాక కాపు, తెలగ, బలిజి, ఒంటరి తూర్పు కాపు సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులుగా మండలి శేషగిరిరావు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. గాజువాక శ్రీకృష్ణరాయ సంక్షేమ సంఘంలో మంగళవారం కాపు నాయకులు పాండ్రంకి జయరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గంగవరం పోర్టు కాంట్రాక్టర్లు పిల్లా వెంకటేశ్వరరావు, బలిరెడ్డి అప్పారావులు పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిలుగా రాజానరామారావు, జెర్రిపోతుల ముత్యాలు, బొండా ఎల్లాజీలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు సంఘం నాయకులు అందరూ ఐక్యమత్యంతో ఉండాలని, బి.సి. హక్కుల సాధనకై రాష్ట్ర కాపు నాడు నాయకులు ముద్రగడ పద్మనాభం ఈనెల 26వ జరప తలపెట్టిన పాదయాత్రను ఎక్కువ మంది హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సత్యారావు, మంగా వరప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు పోరాట విజయ ఫలితమే 151జీఓ అమలు



విశాఖపట్నం : సిఐటియు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ రంగంలో చేస్తున్న పోరాటాలు ఎప్పుడు వృదా కాలేదు. కొన్ని శక్తులు పిఆర్‌సి వేతనమైన రూ.13,000/-లు అమలు కాకుండా రూ.11,000/-లకే అమోదించి కార్మికులకు ద్రోహంచేసినా సరే సిఐటియు యూనియన్ ముగ్గురు మంత్రులకు పెట్టిన షరతుల ప్రకారమే 2సం॥ల తరువాత 151 జీఓ ప్రకారంగా పారిశుధ్యం, నీటిసరఫరా ఇతర అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.12,000/-లు, డ్రైవర్లకు అలాగే నీటిసరఫరా, ఇంజనీరింగ్, హెల్త్ అసిస్టెంట్‌లు, అవుట్‌సోర్సింగ్ మేస్త్రీలు తదితర సెమిస్కిల్డ్ కార్మికులకు రూ.15, 000/-లు మరియు స్కిల్డ్ కార్మికులకు రూ.17,500/-లు అమలు చేయడానికి మున్సిపల్ డైరక్టర్ శ్రీ కన్నబాబుగారు ఉత్తర్వులు జారిచేయడమైనది. పోరాడి సాధించుకున్న మున్సిపల్ కార్మికులకు సిఐటియు జేజేలు పలుకుతోంది.

కార్మికులకు, జివియంసికి, ప్రజలకు నష్టదాయకమైన 279 జీఓని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

జివియంసి కమీషనర్ గారు 151 జీఓ తేది నుండి వేతనాలను వెంటనే అమలు చేయాలని శ్రీ కమీషనర్ గారికి మెమరాండం ఇవ్వడం జరిగింది. మంగళవారం కమిషనర్‌ని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ అధ్యక్షులు జి.సుబ్బారావు, గౌ॥ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు, జె.ఆర్.నాయుడు. ఎమ్.ఈశ్వరరావు, పి.అప్పలరాజు మరియు జివియంసి నాయకులు కె.వి.రమణ పాల్గొన్నారు.

## రాష్ట్రాల్లో జరిగే శాసనసభ ఎన్నికలను తలపించిన
# అడవివరం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలు

సింహాచలం : అడవివరం సహకార పరపతి సంఘం పాలక వర్గం ఎన్నికలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. నాలుగు మండలాల నుంచి 12,500మంది సభ్యులుకు గాను సుమారు 6వేల మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 13మంది డైరెక్టర్ల పదవులకు గాను, ఇప్పటికే నలుగురు డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన తొమ్మిది స్థానాలకుగాను ప్రస్తుతం ఎన్నిక జరుగుతోంది. ఎన్నికల అధికారి ఆర్.జానకిరావు ఆధ్వర్యంలో 26పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. గోపాలపట్నం, పెందుర్తి పోలీసులు గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్రల్లో జరిగే శాసనసభ ఎన్నికలను తలపిస్తున్న సింహాచలం కో ఆపరేటివ్ ఎన్నికలు. టీడీపీ లో ఉన్న రెండు గ్రూపుల నాయకులూ మరియు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓటర్లను ఆకర్షించేందుకు ప్రతి ఒక్కరిని చిరు మందహాసంతో పలకరింపులు చేస్తూ మాకు మాకు ఓటు వేయాలంటూ ఓటర్లను ఆకర్షించారు. సుమారు రెండు వందల మంది పోలీస్ సిబ్బంది మరియు ప్రత్యేకబలగాలతో ఏసీపీ భీమారావు ఆధ్వర్యంలో పెందుర్తి, గోపాల పట్నం, కంచర పాలెం పోలీసు స్టేషన్ సీఐల పర్యవేక్షణలో ఎటువంటి సంఘ టనలు జరుగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేసారు. ఈ ఎన్నికల్లో స్థానిక వోటర్లకన్నా బయటి ఓటర్లు అధికంగా రావడంతో పండగవతావరణం నెలకుంది. సాయంత్రం గం.4 గంటలవరకు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం గం.5ల గంటల నుండి లెక్కింపు కార్యక్రమం ప్రారంభం అయ్యిం దని రాత్రి గం.9 వరకు జరుగ వచ్చు అని అధికారులు తెలిపారు. ఈ ఎన్నికల్లో కర్రి స్వామి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అత్యధిక మెజార్టీతో గెలిచినప్పటికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు వర్గం ఈ గెలుపులో కీలకపాత్ర వహించినట్లు తెలుస్తుంది. అయితే ఈ గెలుపు తెలుగుదేశందా, కాంగ్రెస్‌దా అని స్థానికులు అనుకుంటున్నారు.



అడవివరం కో-ఆపరేటివ్ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకుంటున్న విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు

# ఎన్ఎస్‌టిఎల్ నుండి ఇందిరానగర్ రోడ్డుకు మహర్ధశ



గోపాలపట్నం : ఎన్నో ఏళ్ళు నుండి ఎదురుచూస్తున్న ఎన్ఎస్‌టిఎల్ నుండి ఇందిరానగర్ వరకు ఉన్న రోడ్డుకు ఎట్టకేలకు స్థానిక పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు చొరవతో మోక్షం లభించింది. జివియంసి అధికారులు మరియు టౌన్‌ప్లానింగ్ అధికారులు రోడ్డును పర్యవేక్షించి ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేయాలని, రోడ్డు వెడల్పు వలన నివసించే కుటుంబ వారికి నష్టం కలగకుండా ఎమ్మెల్యే చొరవతో రోడ్డును ప్రజలకు ఇబ్బంది లేకుండా కుదించి రోడ్డును విస్తరించాలని అధికారులకు సూచనలు చేశారు.

రోడ్డు వలన క్రింది ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన చోట రిటైనింగ్ వాల్ నిర్మించాలని సుమారు కోటి రూపాయల నిధులను హెచ్చరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్‌సి శివాజీ, టౌన్‌ప్లానింగ్ అధికారులు రామలింగేశ్వరరెడ్డి, వేణుగోపాల్, ఇఇ నరసింహరావు, స్థానిక తెలుగుదేశం నాయకులు మంగలక్ష్మి, ఓరుపల్లి గోవిందమ్మ, బంగారి తులసీరామ్, నానేపల్లి జయశంకర్, బొడ్డేటి ఈశ్వరరావు, ముడెం సత్యారావు, ఎస్.గౌరి మొదలగువారు పాల్గొన్నారు.

# పారదర్శక పాలన భాజపాతోనే సాధ్యం



గాజువాక: దేశానికి పారదర్శక పాలన భారతీయ జనతా పార్టీతోనే సాద్యమని బీజేపీ నాయకలు చిరసపల్లి నూకరాజు పేర్కోన్నారు. జీవీయంసీ 51వ వార్డు బీజేపీ వార్డు అద్యక్షుడు కిలాడి ముసలయ్య అద్వర్యంలో వార్డులో విస్తారక్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వార్డులోని ప్రతీ ఇంటికీ వెళ్ళి కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, అవగాహన చేసారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు విస్తారక్ కార్యక్రమం ఇంచార్జ్ సిరసపల్లి నూకరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోది అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, వాటిపై అవగాహన లేకపోవడం వలన చాలా మంది సద్వినియోగించుకోవడం లేదని అన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలపట్ల అవగాహన కల్గివుండాలని అప్పుడే సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకోవడం జరుగుతుందని అన్నారు. పార్టీ బలోపేతానికి భాజపా కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు గోందేశిగుర్రప్ప, ఎరుకునాయుడు, మజ్జితాతారావు, నిలాపు పెంటయ్యరెడ్డి, దేవి, రోహిణి, అధిక సంఖ్యలో భాజపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయాకు
# జ్ఞాన సరస్వతి పాఠశాల విద్యార్థి ఎంపిక



అచ్యుతాపురం: మండలంలోని మత్స్యకార గ్రామమైన పూడిమడకలో జ్ఞాన సరస్వతి పాఠశాలకు చెందిన మేరుగు దుర్గా ప్రసాద్ అను విద్యార్ధి నవోదయాకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎరిపల్లి నూకరాజు బుదవారం తెలిపారు. ఈ సందర్భంగా నవోదయాకు ఎంపికైన దుర్గా ప్రసాద్‌ను పాఠశాల డైరెక్టర్‌లు ఎమ్.ప్రవీణ్‌కుమార్, ఎ.కాసుబాబు, వి.మాణిక్యం, పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

నవోదయా పాఠశాలలో ప్రవే శానికి తమ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.

# 15 మోటార్ సైకిళ్ళు సీజ్




సబ్బవరం: మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో వాహనాలు రికార్డులు లేనివారికి డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 15 మోటార్ సైకిళ్ళు (బైక్)లను మోటార్ వాహనాల సర్వీసు అధికారి ఎం.కాశీ విశ్వనాథ్ బుధవారం వాహన తనిఖీలో పట్టుకుని సీజ్ చేశారు. అనంతరం మోటార్ వాహనాల సర్వీసు అధికారి ఎం.కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలో మూడు టీంలుగా వాహన తనిఖీలు చేస్తున్నామన్నారు. ప్రమాదాలు ఎక్కువగా వున్నందున అనకాపల్లి నుంచి సబ్బవరం వరకు స్పెషల్ డ్రైవ్ పోలీసులు ఆధ్వర్యంలో వాహన తనిఖీ చేస్తున్నా మన్నారు. ఇకపై అన్ని రకాలు వాహన రికార్డులు సరిచూసుకుని మాత్రమే డ్రైవింగ్ చేయాలని లేదంటే సహించేది లేదని హెచ్చరించారు. బుధవారం సాధారణ తనిఖీల్లో భాగంగా రికార్డు లేని 15 మోటార్ సైకిళ్ళు(బైక్)లను గుర్తించి సీజ్ చేశామని, వీరంతా కోర్టులో ఫైన్ కట్టి ఆ రశీదు ఆర్‌డి ఆఫీసుకు వెళ్ళి చూపిస్తే మీ బైక్‌లు ఇస్తారని అన్నారు. ఇకపై నుండి ప్రతిరోజు తనిఖీలు చేస్తామని, వాహనాలకు సంబంధించిన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు వాహనంలో వుండాలని అన్నారు.



సీజ్ చేసిన బైక్‌లు


# కృతజ్ఞతాభివందనాలు

ది అడవివరం కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో నాయందు
నమ్మకముంచి అత్యధిక మెజార్టీతో నన్ను
గెలిపించినందుకు గాను ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు
కృతజ్ఞతాభివందనాలు...



మీ ...
కర్రి అప్పలస్వామి

# విజయభాను సంపాదకీయం

## పెద్దల పర్యవేక్షణ ఉండాలి

యువతలోని ఉద్రేకాలే పెట్టుబడిగా పెడ ధోరణులెన్నో ఇవ్వాళ రాజ్యమేలుతున్నాయి. అందులో ఆధునిక టెక్నాలజీ పేరుతో అందుబాటులోకి వచ్చిన ఇంటర్నెట్ లాంటివి యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. సాంస్కృతిక పతనానికి ప్రధాన హేతువుగా మారుతున్నాయి. ఏడెనిమిది తరగతులు చదివే విద్యార్థి నుంచి ఇవ్వాళ స్మార్ట్ ఫోన్లు జేబులో పెట్టుకొని కాలం వెళ్లబుచ్చుతున్నారు.

చదువులతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాల్సిన విద్యార్థులు లేలేత వయస్సులోనే మత్తుకు చిత్తవుతున్న తీరు సమాజాన్ని భయకంపితుల్ని చేస్తున్నది. ఎక్కడో విదేశాల్లోనో, మెట్రో పాలిటన్ నగరాల్లోనో ఉంటుందనుకున్న ప్రమాదకర మాదక ద్రవ్యాలు నగర విద్యార్థులను బలి తీసుకుంటున్న వైనం అందరినీ కలవరపరుస్తున్నది. ఏళ్లుగా నగరంలో మాదక ద్రవ్యాల ముఠాలు చాపకింది నీరులా విస్తరిస్తున్నాయన్న అనుమానాలున్నాయి. మాదక ద్రవ్యాలకు హైదరాబాద్ అడ్డాగా మారిందని తాజా ఘటనలు తేటతెల్లం చేస్తున్నాయి. కెల్విన్ మాస్కెరాన్స్ ముఠా చేతిలో దాదాపు వెయ్యిమంది పాఠశాల విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారినతీరు చూసి నగరవాసులు వణికిపోతున్నారు. మాస్కెరాన్స్ మాదక ద్రవ్యాల రాకెట్ గుట్టుచప్పుడు కాకుండా అమెరికా నుంచి కొరియర్‌లో ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ లాంటి ఖరీదైన మత్తు పదార్థాలను దిగుమతి చేసుకుంటున్నది. ఉన్నతవర్గాలు, వారి పిల్లలే లక్ష్యంగా చేసుకొని ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యార్థులకు చేరవేస్తూ విద్యార్థులను మత్తుకు బానిసలను చేస్తున్నది.

ఈ మధ్యనే చేసిన ఒక అధ్యయనం ప్రకారం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఎక్కువగా మాదక ద్రవ్యాలు వినియోగంలో ఉన్నాయి. తాజా అధ్యయనంలో తేలిందేమంటే మాదక ద్రవ్యాల బారిన పడిన రాష్ట్రాలు పన్నెండింటిలో తెలంగాణ కూడా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఇక పంజాబ్ రాష్ట్రమైతే మత్తుమందుకు బానిసైన ప్రాంతంగా దేశవ్యాప్తంగా చర్చల్లోకి వచ్చింది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ప్రతిరోజూ పంజాబ్‌లో పదిమంది మదకద్రవ్యాలకు బానిసలై చనిపోతున్నారు. జాతీయ నేర గణాంకశాఖ లెక్కల ప్రకారం దేశంలో నానాటికీ మాదక ద్రవ్యాల పీడితుల సంఖ్య పెరిగిపోతున్నది. ఒక స్వచ్ఛంద సంస్థ అధ్యయనం ప్రకారం మాదక ద్రవ్యాల బానిసలుగా చికిత్సకు వస్తున్న 63 శాతం రోగుల్లో 15 ఏళ్లలోపు పిల్లలు కూడా ఉంటున్నారని తెలిపింది. ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వాలు దీనిపై ప్రత్యేక దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని సూచించింది. ఐక్య రాజ్యసమితి కూడా మాదకద్రవ్యాల ప్రమాదాన్ని అన్ని దేశాలూ తీవ్ర సమస్యగా తీసుకోవాలని సూచించింది. ఆధునిక సమాజంలో మానవాళిని పీడిస్తున్న వాటిలో ఉగ్రవాదం తర్వాత మాదక ద్రవ్యాల ప్రమాదమే అతిపెద్దదని తెలిపింది. మారిజౌనా, కొకైన్, బ్రౌన్ షుగర్, గంజాయి, ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ లాంటి మత్తు పదార్థాలు ప్రజలను ముఖ్యంగా యువతను బలితీసుకుంటున్నదని హెచ్చరించింది. ప్రభుత్వాలు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల పట్ల కఠినంగా వ్యవహరించాలి.

ఈ క్రమంలో వారు స్మార్ట్ ఫోన్‌లో చూస్తున్నదంతా పోర్న్ మాత్రమేనని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. ఒక ఏడో తరగతి అబ్బాయి తన తల్లిదండ్రుల ఏకాంత దృశ్యాలను వీడియో తీసి తన మిత్రులతో షేర్ చేసుకున్నాడంటే ప్రమాద తీవ్రత అర్థం చేసుకోవాల్సిందే. ఈ క్రమంలోనే ఎంతోమంది బాల్యంలోనే మానసిక రోగులుగా మారుతున్న తీరు కనిపిస్తున్నది. వీటన్నింటికీ సామాజిక పరిస్థితులకు తోడు కుటుంబ జీవనం కూడా కారణమవుతున్నది. పిల్లలకు ఐదారేళ్లు వచ్చాయనగానే ప్రత్యేక గదులు కేటాయించే నాగరిక సంస్కృతి ఒకటి ఉన్నది. దీంతో ఆ విద్యార్థులు ఒంటరిగా రాత్రంగా ఏం చేస్తున్నారో చూసే తీరిక, ఓపిక నేటి తల్లిదండ్రులకు ఉండటం లేదు. ఈ నేపథ్యంలోంచే విద్యార్థి దశలోనే విపరీత అలవాట్లకు, వ్యసనాలకు బానిసలవుతున్న తీరు కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలోంచే రాష్ట్ర ప్రభుత్వం పబ్బులు, క్లబ్బులపై ఉక్కుపాదం మోపి అసాంఘికశక్తుల ఆట కట్టిస్తున్నది. తాజా కెల్విన్ మాస్కెరాన్స్ డ్రగ్ రాకెట్‌లో కూడా కీలక నిందితులందరినీ అరెస్టుచేసి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీయం. మరోవైపు విద్యార్థుల దైనందిన జీవితాచరణపై కుటుంబ పెద్దల పర్యవేక్షణ ఎల్లవేళలా ఉండాల్సిన అవసరాన్ని తాజా ఘటనలు రుజువుచేస్తున్నాయి. యువత మాదకద్రవ్యాల బారినపడకుండా అటు కుటుంబం, ఇటు ప్రభుత్వం కలిసికట్టుగా కృషిచేయాలి. యువత భవిష్యత్తును తీర్చిదిద్దటంలో సమాజం, కుటుంబ పాత్రే ప్రధానమన్నది మరువరాదు.


# రూ.200 నోట్లపై షాకింగ్ నిర్ణయం?



న్యూఢిల్లీ : పెద్ద నోట్ల రద్దుతో మార్కెట్లో నెలకొన్న చిల్లర కష్టాలకు చెక్ పెట్టేందుకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా త్వరలోనే రూ.200 కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టబోతుంది. ఇప్పటికే వీటి ప్రింటింగ్ ఆర్డర్ కూడా షురూ అయింది. 2017 ఏడాది ముగియడానికి ముందే ఈ కొత్త నోట్లు మార్కెట్లోకి రాబోతున్నాయి. దీని వల్ల లోయర్-డినామినేషన్ కరెన్సీకి సంబంధించిన డిమాండ్, సప్లై% మధ్య అంతరం తగ్గుతుందని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి. అయితే కొత్తగా తీసుకురాబోతున్న రూ.200 కరెన్సీ నోటుపై రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా షాకింగ్ నిర్ణయం కూడా తీసుకోబోతుందని తెలుస్తోంది. ఈ నోట్లను ఏటీఎంల ద్వారా అందించకూడదని యోచిస్తున్నట్టు తాజా రిపోర్టులు పేర్కొంటున్నాయి. వీటిని కేవలం బ్యాంకు బ్రాంచుల వద్దనే సర్క్యూలేట్ చేయాలని ఆర్బీఐ చూస్తుందట.

అచ్చం రూ.10, రూ.20, రూ.50 కరెన్సీ నోట్ల మాదిరిగా ఈ కొత్త రూ.200 నోట్లు కూడా కేవలం బ్యాంకు బ్రాంచులోనే లభ్యం కానున్నాయని రిపోర్టులు పేర్కొంటున్నాయి. గతేడాది నవంబర్‌లో పాత రూ.500, రూ.1000 నోట్లను కేంద్రప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ రద్దుతో మార్కెట్లోకి ఎక్కువగా కొత్త రూ.2000, రూ.500 సప్లయ్ చేయడంతో చిన్న నోట్ల సమస్య ఏర్పడింది. నోట్లు ఉన్నప్పటికీ వాటిని ఖర్చు చేయాలేని పరిస్థితి ప్రజల్లో నెలకొంది. దీంతో రూ.200 నోట్లను కొత్తగా తీసుకురావాలని ఆర్బీఐ నిర్ణయించింది. అయితే రద్దుచేసిన రూ.1000 నోటును ఇప్పట్లో తీసుకొచ్చే ఉద్దేశ్యాలు లేనట్టు ఆర్బీఐ వర్గాలు చెప్పాయి.

# తమ్మారెడ్డి భరద్వాజ ఇంట్లో విషాదం



*ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ మనవడు (కుమార్తె చరిత కొడుకు) సాకేత్ రామ్ వెల్లంకి(19) అమెరికాలో మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు అమెరికాలోని వర్జీనియా, మనస్సాస్‌లో జూలై 5న నిర్వహించనున్నారు. సాకేత్ మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. వెల్లంకి కుటుంబానికి ప్రవాసులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రేపు వర్జీనియాలో నిర్వహించనున్న కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలుగు వారు హాజరు కానున్నారు.*

### కమల్ 'ఒక్కరోజు ముఖ్యమంత్రి' అవ్వాలి ఆనంద్ శంకర్

చెన్నై : విశ్వనటుడు కమల్‌హాసన్ ఒక రోజు ముఖ్యమంత్రి అవ్వాలని దర్శకుడు ఆనంద్ శంకర్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిస్థితుల ద ృష్ట్యా కమల్ హాసన్ ఒక రోజు ముఖ్యమంత్రి అయితే బావుం టుందన్నారు. ఈ విషయమై ఆయన సామాజిక మాధ్యమంలో స్పందిస్తూ 'ముదల్వన్' (ఒకే ఒక్కడు)లో మాదిరి రాష్ట్రానికి ఒకరోజు సీఎం అయ్యే ఆస్కారముంటే కమల్‌హాసన్ ఆ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఆయన తన ఆలోచనల దృష్ట్యా ఒక రోజులో రాష్ట్రాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లగలరని పేర్కొన్నారు. ఇది జరిగే అవకాశం కూడా ఉందన్నారు. ఇది కేవలం తన అభిప్రాయం మాత్రమేనని, చిన్నతనంగా ఉంటే క్షమించాలని పేర్కొన్నారు.

### పోటీల నిర్వహణ ఛాలెంజ్‌గా నిలిచింది

**క్రీడలశాఖ మంత్రి చంద్రసారథి బెహర**

భువనేశ్వర్ : ఆసియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల నిర్వహణ క్రీడలశాఖ ఛాలెంజ్‌గా తీసుకుందని క్రీడల శాఖ మంత్రి చంద్రసారథి బెహర అన్నారు. ఇడ్కో, బీఎంసీ, నిర్మాణాల శాఖ, విద్యుత్తుశాఖ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకుని స్టేడియంను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ పోటీలు ఒడిశాకు ప్రపంచస్థాయిలో గుర్తింపు ఏర్పర్చుతుందని అన్నారు. పోటీలు విజయవంతంగా జరిపేందుకు అందరి సహకారం అవసరమన్నారు. ఈ పోటీలు నిర్వహణకై ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, ప్రధాన కార్యదర్శి ఆదిత్య పాఢి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు సహకారం ఎంతో ఉందన్నారు. ఏర్పాట్లలో 60మంది ఓఏఎస్ అధికారుల పాత్ర ఉందన్నారు. స్టేడియంలో రూ.10కోట్లు వ్యయంతో ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. ఇడ్కో సంస్థ గ్యాలెరీలను తీర్చిదిద్దింది. పోటీలు నిర్వహణకై ప్రభుత్వం రూ.100కోట్లు మంజూరు చేసింది. కళింగ స్టేడియం ఆధునీకీకరణ, స్టేడియంకు సంధించే మార్గాల మరమ్మత్తులు, నగర సౌందర్యీకరణ వంటి పనులు జరిపామని పేర్కొన్నారు.

# చాక్లెట్స్‌లో గంజాయి



నిజామాబాద్: జిల్లాలో అక్రమంగా సాగుతున్న గంజాయి దందా గుట్టును పోలీసులు బుధవారం రట్టు చేశారు. చాక్లెట్స్‌లో గంజాయి పెట్టి అమ్ముతున్న గ్యాంగ్‌లో ఓ వ్యక్తిని లలిత మహల్ థియేటర్ సమీపంలో అరెస్టు చేశారు. గంజాయిని చాక్లెట్స్‌లో ఉంచి ఒక్కొంటికి రూ.5 చొప్పున కూలీలకు, హమాలీలకు అమ్ముతున్నట్లు గుర్తించారు.

అతని వద్ద నుంచి భారీ మొత్తంలో చాక్లెట్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి గంజాయిను తెప్పించి జిల్లాలో అమ్ముతున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్ తెలిపారు. రూ.45 విలువైన గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. దీని వెనుక ఉన్న సూత్రధారులెవరనే దానిపై దర్యాప్తు చేపట్టామని వెల్లడించారు.

# భారీగా నకిలీ విత్తన ప్యాకెట్లు స్వాధీనం

హైదరాబాద్: నగరంలో భారీ ఎత్తున నకిలీ విత్తనాలు పట్టుబడ్డాయి. హయత్ నగర్ పరిధిలోని మునుగానూరులో ఎటువంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న పత్తి, కూరగాయల విత్తనాల గోదాంపై హయత్ నగర్ పోలీసుల వ్యవసాయ అధికారులు దాడులు చేశారు.

ఈ ఘటనకు సంబంధించి ఒకరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. గోదాంలో 850 బెండకాయ విత్తనాల ప్యాకెట్లు, 500 పత్తి విత్తనాల ప్యాకెట్లు, 15 బ్యాగుల మక్కా జొన్న విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# సమయం

## దుష్టులకు దూరంగా వుండవలెను

దుష్టులతో స్నేహం చేస్తే మనకూ అదే విధమైన పేరు వస్తుంది. మీరు మంచివారయినా మీ సావాసగాళ్ళు చెడ్డవారైతే మిమ్మల్ని కూడా చెడ్డవారిగానే ఈ లోకం పరిగణిస్తుంది. తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు తాగుతున్నాడనే అంటారు. అంటే దుష్టుల ఛాయకు అంత చెడ్డపేరు వుందన్నమాట. చెడ్డవారితో స్నేహం మొదలు బాగానే వుంటుంది. కానీ చివరకు వ్యసనాలను, అనేకమైన ఇతర దుర్గుణాలనూ నేర్పిస్తుంది. కాబట్టి చెడ్డవారికి దూరంగా వుండటం మంచిది. ఈ విషయాన్ని ఓ వేమన పద్యం ద్వారా విందాం.

'కానివానితోడు గలసి మెలుగుచున్న
గానివానివలెనె కాంతురవని
తాడిక్రిందుబాలు త్రాగిన చందమౌ
విశ్వదాభిరామ వినురవేమ'

... రచయిత
వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

| మాసం : ఆషాడం; తిథి: త్రయోదశి రా.తె. 04-43<br>అనూరాధ ఉ. 09-00 వ.మ.03-12ల 04-58 | గురువారం<br>06-07-2017 |
|---|---|

**మేషం** : ఏ విషయంలోను ఒంటెద్దు పోగడ మంచిది కాదు. మీ శ్రీమతి మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. బేకరి, పండ్ల, స్వీట్ వ్యాపారాలు జోరుగా సాగుతాయి. గృహోపకరణాలు, వాహనం అమర్చుకుంటారు.

**వృషభం** : ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. హోటల్, క్యాటిరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఒక వేడుకను ఘనంగా నిర్వహించటానికి యత్నాలు మొదలెడతారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందుతారు.

**మిథునం** : ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. నూతన ప్రదేశాలు సందర్శనలు అనుకిలిస్తాయి. వృత్తుల వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి.

**కర్కాటకం:** బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటారు. గతంలో పోల్చుకుంటే ప్రస్తుత ఆర్థికస్థితి కొంత మెరుగనిపిస్తుంది. వైద్య రంగాల వారికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు.

**సింహం:** స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. సంఘంలో మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కారానికి బాగా శ్రమిస్తారు. అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బందులెదుర్కొంటారు. ఇసుక, క్వారీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వాధికారుల నుంచి వేధింపుల తప్పవు.

**కన్య:** రాజకీయ నాయకులు సభ, సమావేశాల్లో పాల్గొంటారు. మనోధైర్యంతో యత్నాలు సాగించాల్సి ఉంటుంది. ఏజెంట్లు, బ్రోకర్లు, వృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అనుకూలిస్తాయి.

**తుల:** ఒక స్థిరాస్తి విక్రయించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ధనవ్యయం అధికంగా ఉంటుంది. మార్కెట్ రంగాల వారు టార్కెట్లను సునాయాసంగా పూర్తి చేస్తారు. క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. మీ భావాలు, ఆలోచనలకు మంచి స్ఫూర్తి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లకు చికాకులు అధికమవుతాయి.

**వృశ్చికం:** ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒత్తిడి అధికం. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రింటింగ్ రంగాల వారికి మందకొడిగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి సలహా మీకెంతగానో నచ్చుతుంది. పత్రిక, వార్తా సంస్థలలోని వారి ఏమరుపాటుతనం వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు.


**ధనుస్సు:** ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. స్త్రీలకు షాపింగ్‌లోను, పనివారల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. నిరుద్యోగులు వచ్చిన తాత్కాలిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం శ్రేయస్కరం. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు.

**మకరం:** ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు. బంధువులతో చిన్న చిన్న కలహాలు జరిగే ఆస్కారం ఉంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. ప్రముఖుల పరిచయాలు, పాత మిత్రుల కలయిక మీ ఉన్నతికి దోహదపడతాయి. ఆదాయానికి సరిపడని ఖర్చు కానవస్తుంది.

**కుంభం:** దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళుకువ అవసరం. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఇంజనీరింగ్, మెడికల్, కంప్యూటర్, శాస్త్ర రంగాల వారికి పురోభివృద్ధి. ముఖ్యమైన పర్యటనలలో అవాంతారాలు ఎదురైనా జయం పొందుతారు. సమయాన్ని వృధా చేసే కొలది నష్టాలను ఎదుర్కొంటారు.

**మీనం:** వ్యాపారాల్లో నష్టాలు, ఆటంకాలు క్రమేణా అధికమిస్తారు. స్త్రీలపై సన్నిహితులు, చుట్టుపక్కల వారి ప్రభావం అధికంగా ఉంటుంది. వాహనం నిదానంగా నడపటం క్షేమదాయకం.

# షిర్డీ 'సాయిబాబా' జీవిత చరిత్ర



( గత తరువాయి)

పట్టి ఓడిపోయిన తరువాత బాబాలో చాలా మార్పు వచ్చింది. సూఫీ ఫకీరులలాగా మోకాళ్ళ వరకు ఉండే 'కఫనీ', తలకు టోపీలాగా చుట్టిన గుడ్డ ధరించడం మొదలుపెట్టారు. ఇలా ముస్లిం ఫకీరులా ఉండే బాబాకు స్థానిక హిందువులనుండి కొద్దిపాటి ప్రతిఘటన కూడా ఎదురయ్యింది. 1918లో తన మరణం వరకు సాయిబాబా షిరిడీలోనే ఉన్నారు. ఒక పాత మసీదును తన నివాసం చేసుకొన్నారు. యాచన అతని వృత్తి. మసీదులో ధునిని వెలిగించారు. అందులోనుండి విభూతిని తీసి తన దర్శనానికి వచ్చేవారికి పంచే వారు. అది తమకు రక్షణ ఇస్తుందని భక్తులు నమ్మేవారు. వచ్చిన వారికి ఉపదేశాలు, ధర్మ బోధలు చేసేవారు. చాలా మహత్తులు చూపించే వారని భక్తులు చెబుతారు. స్వయంగా వండి ప్రసాదాన్ని పంచేవారు. ఉత్సవాలలో పాల్గొనేవారు. ఒకోమారు విపరీతంగా కోపం చూపేవారు.

1910 తరువాత సాయిబాబా పేరు దేశమంతటా తెలిసింది. గొప్ప మహత్తులు చూపే సాదువనీ, లేదా అవతారమని విశ్వసించే భక్తులు పెక్కురు బాబా దర్శనానికి రాసాగారు.16 అక్టోబరు 15, 1918 మధ్యాహ్నం 2.30కి బాబా తన భక్తుని వడిలో మహా సమాధి చెందారు. ఆయన దేహం బూటెవాడలో ఖననం చేయబడింది. అక్కడే 'సమాధి మందిరం' నిర్మించబడింది.

**ముఖ్యమైన శిష్యులు**

సాయిబాబా తన మార్గానికి, ఉపదేశాలకు చెందిన సంస్థాగత ఏర్పాట్లు ఏవీ చెయ్యలేదు. ప్రత్యేకించి తన శిష్యులు అని చెప్పుకొనే వ్యవస్థ కూడా ఏమీ లేదు. ఆయన అందరికీ చెందినవారు. సకోరీకి చెందిన ఉపాసనీ మహారాజ్, అహమ్మద్ నగర్‌కు చెందిన మెహర్ బాబా వంటి సాయిబాబా భక్తులు ప్రసిద్ధులయ్యారు.

శ్రీ సాయిబాబా జీవిత సమయంలో కొందరు భక్తులు ఆయనను సదా అంటిపెట్టుకొని ఉన్నారు **వారిలో ముఖ్యులు:** మహాల్సాపతి, హేమాండ్ పంతు, శ్యామా ,తాత్యా.

**బోధనలు**

మసీదు గొడకానుకొని ఉన్న సాయిబాబా, భక్తులతోడుగా తన దైనిక వ్యవహారాలలోను, బోధనలలోను సాయిబాబా హిందూమతానికి చెందిన సంప్రదాయాలనూ, ఇస్లాం సంప్రదాయాలనూ కూడా పాటించారు. నమాజ్ చదవడం, అల్-ఫతీహా మననం, ఖొరాన్ అధ్యయనం వంటి ఆచారాలను ప్రోత్సహించారు కాని చాలా ఇతర ఆచారాలను పాటించలేదు. ఆయన దుస్తులు కూడా సూఫీ ఫకీర్ తరహాలోనే ఉండేవి. మతం, కులం వంటి భేదాలపై ఆధారపడిన విద్వేషాలను పూర్తిగా వ్యతిరేకించారు. అలాగే సనాతన ఛాందస సంప్రదాయాలను, ఏ మతానివైనా గాని, ఖండించారు. తాను ఫకీరుగా ఉన్నా తన అనుయాయులను సామాన్య గృహస్థ జీవనం గడపమని చెప్పారు. ప్రార్థన, భగవన్నామస్మరణ, పుణ్యగ్రంథ పఠనం-వీటిని ప్రోత్సహించారు. ఖొరాన్ చదువమని ముస్లిములకూ, రామాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ స్తోత్రం వంటివి పారాయణం చేయమని హిందువులకూ ఉపదేశించారు. నీతి బద్ధమైన జీవనం గడపమనీ, ఇతరులను ప్రేమించి సహాయం చేయమనీ చెప్పారు. తన భక్తులకు రెండు ముఖ్యమైన లక్షణాలు అలవరచుకోమని పదేపదే చెప్పారు - అవి శ్రద్ధ (విశ్వాసం, భక్తి, దీక్ష), సబూరి (ఓర్పు, సాధన). నాస్తికత్వాన్ని తప్పు పట్టారు. అశ్రద్ధ చేయకుండా బాధ్యతలు నెరవేర్చాలనీ, వ్యామోహానికి లొంగకుండా తృప్తులు కావాలనీ ఉపదేశించారు. రెండు మతాల గ్రంధాలనూ సాయిబాబా ఆదరించి వ్యాఖ్యానించారు. వాటిపై ఆయనకు లోతైన పరిజ్ఞానం ఉందని ఆయనతో ఉన్నవారు చెప్పారు. హిందూ మత విషయాలపై బాబా వ్యాఖ్యానాలలో అద్వైతం, భక్తి అంశాలు కలగలిసి ఉండేవి. తన నివాస స్థానమైన మసీదుకు ద్వారకామాయి అని పేరు పెట్టుకున్నారు. భగవంతుడు అంతటా, అందరిలోనూ ఉన్నాడ నేది బాబా బోధనలలో ఒక ముఖ్యాంశం. సాయిబాబా ఉపదేశాలు ఇస్లామిక్ సిద్ధాంతాలకూ, ఉపనిషత్సూత్రాలకూ కూడా సరిపోతాయి. ఈ లోకం నశ్వరమనీ, భగవంతుడిచ్చే మోక్షమే శాశ్వతమనీ చెప్పారు. సాధనలో గురువు ప్రాముఖ్య తను గురించీ, గురువునే దేవుడిగా భావించమనీ పదేపదే చెప్పారు. పూర్వపు కర్మల కారణంగా వివిధ ఫలితాలు సంభవిస్తాయని కూడా చెప్పారు. సాయిబాబా రచించిన గ్రంధాలేవీ లేవు. సాయిబాబా బోధనలు మౌఖికంగానే శిష్యులకు లభించాయి. అవి పెద్ద పెద్ద ఉపన్యాసాలు కావు. సమయానుసారంగా చేసిన చిన్న చిన్న ఉపదేశాలు. తన వద్దకు దర్శనానికి వచ్చిన వారిని తరచు సాయిబాబా దక్షిణ అడుగుతుండేవాడు. అలా వచ్చిన ధనాన్ని పేదలకు పంచిపెట్టేవారు. మిగిలిన కొద్దిపాటి ధనంతో పుగాకు, -- **సశేషం** --

## సంకీర్తన

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# ఏరియా ఆస్పత్రిలో వైద్యుని దాష్టీకం

**- విద్యార్థి, ఉపాధ్యాయురాలిని గెంటివేయించిన వైనం**

**- ఆగ్రహంతో నిలదీసిన ప్రజలు**



బాలున్ని బయటకు గెంటివేస్తున్న వైద్యుడు

అనకాపల్లిటౌన్, మనం : నిరుపేదలకు వైద్యం అందించాల్సిన వైద్యుడు దాష్టీకం చెలాయించి, చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన వారికి భయభ్రాంతులకు గురి చేసిన వైనం స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో బుధవారం చోటుచేసుకుంది. గాంధీనగరం అర్బన్ రెసిడెన్సియల్ హాస్టల్‌కు చెందిన డి.మహేష్ ప్రాథమిక పాఠశాలలో 3 వ తరగతి చదువుతున్న విద్యార్థికి తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఉపాధ్యాయురాలు శాంతకుమారి హాస్టల్ కేర్‌టేకర్ ఎం.రాజబాబుకు కబురు చేసింది. వీరిద్దరు కలసి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఓపీ చీటి రాయించి డ్యూటీ డాక్టర్ శ్రీనివాస్ దగ్గరకు తీసుకువచ్చారు. తీవ్రమైన కడుపునొప్పికి తాళలేకపోతున్నాడని చూడాలని వీరు కోరారు. తనకు సమయంలేదని, తాను చూడనని, అయినా అనుమతి లేకుండా నా రూమ్‌లోకి ఎలా వచ్చారంటే రంకెలు వేయడంతో వీరు బిత్తరపోయారు. విద్యార్థికి సీరియస్‌గా ఉంది కనుక తీసుకువచ్చామని హాస్టల్ కేర్‌టేకర్ రాజబాబు బదులిచ్చారు. ఎక్కువగా మాట్లాడుతున్నారేంటి అంటూ ఆగ్రహం పట్టలేని డాక్టర్ శ్రీనివాస్ సెక్యూరిటీ గార్డులను పిలిచి విద్యార్థితో పాటు ఉపాధ్యాయురాలిని, హాస్టల్ కేర్‌టేకర్‌ను బయటకు గెంటివేయించారు. ఈ గలాటాకు గుమిగూడిన ప్రజలు వైద్యుని తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చికిత్స కోసం వచ్చిన వారి పట్ల ఇలా వ్యవహరించడం అనుచితం కాదని గట్టిగా నిలదీయడంతో ఆస్పత్రి వర్గాలు కలుగచేసుకుని బాలునికి చికిత్స చేయించారు. కాగా ఈ గొడవకు తీవ్రంగా బయపడిన బాలుడు మాత్రం నాకు ఏ చికిత్స వద్దు బాబోయ్ నన్ను ఇంటికి తీసుకు పొండి అంటూ ఏడుపు లంకించుకున్నాడు. గుమిగూడిన ప్రజలు బాలునికి ఎంత నచ్చచెప్పినా ఏడుపు ఆపలేదు. ఉపాధ్యాయురాలు మహిళ అని చూడకుండా అగౌవరంగా మాట్లాడారంటూ ఉపాధ్యాయిని శాంత కుమారి ఆవేదన వ్యక్తం చేసింది. హాస్టల్ కేర్‌టేకర్‌పైనే దౌర్జన్యం చేయించిన వైద్యుడు ఇక దూర పాంతాల నుంచి వచ్చిన వారి పట్ల ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చని రాజబాబు అన్నారు. ఇదిలా ఉండగా లంకెలపాలెంకు చెందిన ఒక నిరుపేద మహిళ లక్ష్మి కిందపడిపోవడంతో చేయి విరిగింది. ఆసుపత్రికి వచ్చి ఓపీ చీటి రాయించుకుని ఎక్స్ రే తీయించుకుని ఇదే వైద్యుని వద్దకు వచ్చింది. నొప్పి ఎక్కువగా ఉందని చూడాలంటూ అడగడంతో ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆమె అవమానంతో వైద్యం చేయించుకోకుండానే వెనుతిరిగింది.

కనీస పర్యవేక్షణ కరవు....రోగుల ఇక్కట్లు

ఆసుపత్రిలో వైద్యులు ఆడిందే ఆట....పాడిందే పాటగా చెలామణి కావడం వెనుక కనీస పర్యవేక్షణ కొరవడడమేనని చెప్పవచ్చు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కాని ఆసుపత్రి అధికారులు కాని కనీసం దృష్టి సారించడం లేదు. ఆసుపత్రిలో ఇంత గొడవ జరిగిన ఆసుపత్రి సూపరింటెండెంట్ జగన్మోహనరావుకు తెలియకపోవడం విశేషం. అంటే పరోక్షంగా వైద్యులకు కొమ్ము కాస్తున్నారన్నది అర్థం అవుతుంది. కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని కబుర్లు చెప్పే నాయకుల ప్రకటనలు చూసి అంతా నవ్వుకుంటున్నారు.



బాలునికి మద్దతుగా నిలిచిన ప్రజలు

SVR గోల్డ్ లోన్స్
మీ బంగారాన్ని బ్యాంక్/ప్రైవేటు సంస్థలలో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును.
Contact No:
75696 87774

శ్రీ దుర్గా మల్లేశ్వర ద్వాదశి జ్యోతిర్లింగ దేవాలయం
వివాహ విషయంలో ఆటంకములు ఎన్ని సంబంధములు చూసినా కుదరకపోవుట(స్త్రీలు, పురుషులు) సంతానం లేకపోవుట, వ్యాపార విషయంలో ఆందోళనలు, ఎంత కష్టపడినా ఫలితం లేకపోవుట, సమస్యల వలన సతమతమవుట, పైన ఉదహరించిన సమస్యలకు జాతక చక్రం వేసి, నాడీ పరీక్షించి, హస్త సాముద్రికం ద్వారా మీ సమస్యలకు ఖచ్చితమైన పరిష్కారం చూపబడును.
కాలసర్ప దోషం, నాగదోషం, కుజదోషం, రాహుకేతువుల పూజ, వివాహ విషయములకు, అన్ని రకముల పూజలకు సంప్రదించవచ్చును.
పెళ్ళిరోజు, పుట్టినరోజు, మీ ఉద్యోగ విరమణ ఇలా మరే సందర్భంలో అయిన అన్నదానం చేయు భక్తులు ముందుగా సంప్రదించినచో అతి తక్కువ ఖర్చుతో అన్నదాన కార్యక్రమం జరిపించి మరియు మీ గోత్ర నామముపై విశేష పూజ జరుపబడును.
సూచన : ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకుని రావలెను.
హైస్కూల్ గ్రౌండ్ ఎదురుగా, దేవి పీఠం, కొత్తవలస, విజయనగరం జిల్లా.
9441126714
8331827714

## 7, 8, 9 తేదీల్లో పారిశ్రామిక అవగాహనపై ప్రదర్శనలు

ఒంగోలు : ప్రభుత్వం పరిశ్రమలకు కల్పిస్తున్న రాయితీలు-ప్రోత్సాహకాలు, ఇతర సదుపాయాలపై అవగాహన కల్పించడంతోపాటు పరిశ్రమలకు బ్యాంకుల నుంచి సహకారం.. ఇతర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 7, 8, 9 తేదీల్లో తిరుపతిలో పారిశ్రామిక సదస్సు నిర్వహిస్తున్నట్లు పరిశ్రమలశాఖ జీఎం టి.ఆనంద్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని ఔత్సాహికులు ఈ అవగాహన ప్రదర్శనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతోపాటు దేశం నలుమూలల నుంచి పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల్లో వాడే యంత్రాల ఉత్పత్తిదారులు, బ్యాంకర్లు పాల్గొంటారని ఆయన వెల్లడించారు. డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్, యునైటెడ్ క్రియేషన్సు ఆర్గనైజేషన్స్ సంయుక్తంగా న్విహించే నేషనల్ ఇండస్ట్రియల్ మెషినరి ఎక్స్పోలో పాల్గొనాలని కోరారు.

### చంద్రబాబు హామీలు గాలి మూటలు

ఆదోని : చంద్రబాబు మాటలు, ఆయన హామీలు గాలి మూటలుగా మిగిలిపోయాయని వైకాపా ప్రచార కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దేవ అన్నారు.

## జీవీయంసీ 49వార్డులో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



సింథియా: జీవీయంసీ 49వ వార్డు త్రినాధపురం లో వార్డు తేదేపా జన్మకమిటీ సభ్యులు అభివృద్ధి పనులకు మంగళవారం శంఖుస్థాపన చేసారు. ఈ సందర్బంగా వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జిసోమేష్ మాట్లాడుతూ తెదేపా తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వ నిధులు సుమారు రూ.15లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించామని త్వరిగతిన పూర్తి చేసి అందుబాటు లోనికి తేవాలని పశ్చిమ నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే పి. గణబాబు గుత్తేదారున్ని ఆదేశించనట్లు సోమేష్ తెలిపారు.మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు కాకిపోలిరెడ్డి, తెదేపా నాయకులు జోజిబాబు, డొప్ప రమణ, తెదేపా కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ కంపెనీలకు జిఎస్‌టి నమోదు తప్పనిసరి

విశాఖపట్నం: పెట్రోల్, డీజిల్ ఉత్పత్తులు జిఎస్‌టి పరిధిలోకి రానప్పటికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని జాయింట్ కమిషనర్ స్టేట్ టాక్స్‌స్ కె.నాగేంద్ర స్పష్టం చేశారు. ప్రముఖ హోటల్లో బుధవారం ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, డీలర్స్‌లతో జిఎస్‌టి నమోదు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ జిఎస్‌టి అమలు అవుతున్న నేపధ్యంలో ప్రతి రంగానికి అవగాహన అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి 6 జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. రిజిస్ట్రేషన్లు అవసరమా లేదా అన్న విషయాలపై సెంట్రల్ ఎక్స్‌జ్ అధికారులు ప్రొజెక్టర్ ద్వారా క్లుప్తంగా వివరించడం జరుగుతుందన్నారు. దీనివలన ప్రతినిధులు సందేహాలు నివృత్తి అవ్వడానికి అవకాశాలు వుంటాయన్నారు. కాగా జిఎస్‌టి పరిధిలో లేనప్పుడు ఎందుకు నమోదు చేసుకోవాలనంటే పెట్రోల్, డీజిల్ అమ్మకాలు మినహాయిస్తే ఇతర వస్తువులు అమ్మకాలు వుంటాయని వాటిద్వారా జిఎస్‌టి టాక్స్ పరిధిలో వస్తారని, తద్వారా జిఎస్‌టి పరిధిలో ఈ రంగాలు కూడా నమోదు అవసరమని చెప్పారు. రాష్ట్రానికి 43శాతం పెట్రోల్ రంగం ద్వారానే ఆదాయం వస్తుందని, సంవత్సరానికి 9వేల కోట్ల రూపాయిలు ఆదాయం పన్నుల రూపంలో వస్తుందని అన్నారు.


## మద్యంపై సుప్రీం నిర్ణయాన్ని గౌరవించాలి

విశాఖపట్నం: మద్యం పాలసీపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని అందరూ గౌవరించాలని బీజేపీ నగరశాఖ అధ్యక్షుడు నాగేంద్ర అన్నారు. బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇష్టం లేని విధంగా ఎటువంటి మద్యం దుకాణాలు వున్నా వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జాతీయ రహదారికి 500 మీటర్ల పరిధిలో గల మద్యం దుకాణాలు, బార్లను తొలగించాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని ఆయన గుర్తు చేశారు.అలాగే రాష్ట్ర రహదారులకు 220మీటర్ల దూరంలో మద్యం దుకాణాలు ఉండరాదన్నారు. ఈ నెల 7వతేదీన సిరిపురం వుడా బాలల థియేటర్‌లో జిఎస్‌టిపై జరిగే అవగాహన కార్యక్రమం జరుగుతందని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులుపాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు యథాతథం

కర్నూలు : మద్యం వ్యాపారుల నిరీక్షణకు ఫలితం దక్కింది. నగరపాలక సంస్థ, పురపాలికలు, మండల కేంద్రాల పరిధిలోని రహదారులను స్థానిక నిర్వహణ రహదారులు (మేజర్ డిస్టిక్ రోడ్స్)గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు 28 జారీ చేసింది. జిల్లాలో 204 మద్యం దుకాణాలు, 43 బార్ల అను మతులను కొత్తగా వ్యాపారులకు కేటాయిం చారు. అయితే జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల వెలుపల వీటిని ఏర్పాటు చేసుకోవాలని, ఇతరత్రా నిబంధనలు పాటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో అనుమతులు పొందిన వ్యాపారులు బార్లు, మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకోవటం కష్టసాధ్యంగా మారింది. కొత్త ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు.పలు ప్రాంతాల్లో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతూ ఆందోళనలు, ధర్నాలు జరిగి ప్రతికూల పరిస్థితులు ఎదురవటం సమస్యగా మారింది. దీంతో నగర, పట్టణ ప్రాంతాల పరిధిలో ఉండే జాతీయ, రాష్ట్ర రహదారులను స్థానిక నిర్వహణ రహదారులుగా మార్చాలని కోరుతూ వ్యాపారులు దుకాణాలు, బార్లు ఏర్పాటు చేసుకోకుండా నిరీక్షిం చారు. చాలామంది వ్యాపారులు అనుమతులకు సంబంధించిన ధ్రువపత్రాలు పొందలేదు. ఈ మేరకు 1వ తేదీన జిల్లాలో మద్యం దుకాణం, బారు లేని పరిస్థితి నెలకొనటంతో మద్యం సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో అక్రమ మద్యం వ్యాపారం జోరందు కుంది. కొందరు వ్యాపారులు మాత్రం 2వ తేదీ నుంచి ఒక్కొక్కరు దుకా ణాలు ఏర్పాటు చేసుకోవటం మొదలుపెట్టారు. సోమవారం నాటికి జిల్లా వ్యాప్తంగా 62 మద్యం దుకా ణాలు, రెండు బార్లు ఏర్పాటు చేశారు. కర్నూలు, ఇతర అన్ని ప్రాంతాల్లో తక్కువ దుకాణాలు ఏర్పాటు కావటంతో మందుబాబుల రద్దీ నెలకొంది.

## మూడో వేతన సవరణకు డిమాండ్



నెల్లూరు : బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు మూడో వేతన సవరణను వెంటనే అమలు చేయాలని నేషనల్ ఫోరం ఆఫ్ బీఎస్ఎన్ఎల్ యూనియన్స్, అసోసియేషన్స్ డిమాండ్ చేసింది. ఆ సంఘం ఆధ్వర్యంలో బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట రెండు రోజుల రిలే నిరాహర దీక్షలలో భాగంగా నిరనస చేపట్టారు. ఈ సందరేగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ నాన్ ఎగ్జిక్యూటివ్ వేతన సవరణకు డీపీఈ మార్గదర్శకాలను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఎన్ఎఫ్‌టీఈ నాయకులు రాజేంద్ర, షేక్ బషీర్, టీఈబీయూ, ఎస్ఈడబ్ల్యూఏ అధ్యక్షుడు బెనర్జీ, బీటీఈయూ మల్లారెడ్డి, పీఈడబ్ల్యూఏ లక్ష్మీ నారాయణ, టీవోఏ నాయకులు పాల్గొన్నారు.

# వీనుల విందుగా కృష్ణమయ్య జయతి ఉత్సవం



సింహాచలం : సింహాద్రిపై తొలితెలుగు వాగ్గేయకారుడు కృష్ణమయ్య జయతి ఉత్సవం వీనుల విందుగా జరిగింది. ఆషాఢ శుద్ధ ద్వాదశిరోజు కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామ చంద్రమోహన్, సహాయ కార్యనిర్వాహణాధికారి ఏమ్వీకే ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి బెడామండపంలో ఉన్న కాంతకృష్ణమయ్య విగ్రహం వద్ద ఆగమశాస్త్ర ప్రకారం ప్రత్యేక పూజలు జరిగాయి. బేడామండపంలో ఉన్న తొలి వాగ్గేయ కారుడు కృష్ణమయ్య శిలారూపంకు కార్యనిర్వాహణాధికారి పూల మాలలు వేసి నమస్కరించారు. అనంతరం సహాయ కార్య నిర్వహణాధికారి ఏమ్వీకే మాట్లాడుతూ బాలుడు.. ఉత్తమ సంస్కారమూ, పాండిత్యమూ, దైవభక్తీ ఉన్న కుటుంబం లో పుట్టినవాడు.. అంధత్వం తో జన్మించిన విధి వంచితుడు... కన్నవారి చేతే, ఎవరో చెప్పిన మాటలు నమ్మి దురదృష్ట జాతకుడిగా ముద్రపడి, వద్దనుకొని పాడుపడ్డ బావిలో పారవేయ బడ్డవాడు. విధి విరిచేసిన ఆ బాలుడి జీవితాన్నిసింహగిరిపై కొలువున్న శ్రీ వరాహ నృసింహ స్వామి దరి చేర్చాడు. 12 - 13 వశతాబ్దాలకు చెందిన ఆ బాలుడే పెరిగి పెద్దవాడై సింహగిరి నరహరి వచనములు వ్రాసి శ్రీకంఠ కృష్ణమాచార్యులు లేదా కృష్ణమయ్యగా ప్రసిద్ధికెక్కాడు.

ఆ అంధ బాలుడిని బావిలోతీగలమధ్య వ్రేలాడుతుండగా చూసిన శ్రీమాన్ కృష్ణ కుమార స్వామి అనే గురువుగారు తమ వద్దకు చేర్చుకొన్నారు. గురువుగారి పెంపకం లోనే కాస్త పెద్దవాడయాడు. ఒకనాడుగురువుగారితో కలసి సింహగిరి పుణ్య క్షేత్రానికి వెళ్ళాడు. గురువుగారు మన క్రిష్ణమయ్యని కొండదిగువనే మఠంలో ఉంచి, వారు నరహరి దర్శనార్థం కొండపైకి వెళ్ళారు. ఆ వెళ్ళడం మూడురోజుల పాటూ ఉండి పోయారు. చిన్నతనం నుండీ గురువునే నమ్ముకొని ఉన్న క్రిష్ణమయ్యకు ఈ ఎడబాటు దుర్భరం అయిపొయింది. ఆకలి దప్పులు చూసే వారులేకపోయారు.

కానీ ఏదిక్కూ లేనివాడికి ఆ దేవుడే దిక్కు అన్నట్లు నరసింహ స్వామి కరుణా కటాక్ష వీక్షణాలు ఆ బాలుడిపై పడ్డాయి. బాలుని రూపంలో వచ్చిన స్వామి చిన్నగిన్నెతో పాలు తెచ్చి తాగమన్నారట. త్రాగిన పిదప ఆ పాలతో తడిసిన చేతులతో కంటినీరు తుడుచుకోగా చూపు వచ్చిందట. అప్పుడు బాలుని రూపం లోఉన్న స్వామే తన కాళ్ళపైపడిన కృష్ణ మయ్యను పైకి లేపి, తనను చాతు ర్లక్ష సంకీర్తనా వచనాలతో పూజిం చమని ఆజ్ఞాపించాడట.

అప్పటి నుంచీ క్రిష్ణమయ్య సింహాచలం లోనే నివసిస్తూ సింహగిరి నరహరి వచన ములు వ్రాసి శ్రీ వరాహ నారసింహుని పరవశింపజేసి బాలుని రూపం లో నాట్యమాడేలా చేసిన భక్తాగ్రగణ్యుడయ్యాడు. స్వామివారి పద కొండవ అవతారంగా కొనియాడబడిన భక్తులచే కృష్ణమయ్య తొలి తెలుగు వాగ్గేయ కారుడిగా ఖ్యాతి కెక్కాడని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ బేడా మండపం చుట్టూ స్వామివారిని తిరువీధి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రానున్నరోజుల్లో కృష్ణమయ్య రచించిన కీర్తనలను భక్తులకు సీడీల రూపంలోకి మర్చి అందుబాటులోకి తేనున్నారు. ఈ సందర్భంగా సింహగిరి అంతా భక్తులతో రద్దీగా ఉంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**మహారాజశ్రీ రాజాం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు**

**EP 41/2015 in OS 73/2013**

కోడి వెంకటరావు ...వాది DHR

బల్లా వెంకటరమణమూర్తి ...ప్రతివాది JDR

బల్లా వెంకట రమణమూర్తి S/o. లేటు వెంకట రామారావు, Door No 19-2-2/1, C/o. ఆకుల సత్యంగారి యిల్లు, వానపల్లివారి వీధి, భీమవరం, ప॥గో॥ జిల్లా

పై నెంబరు అమలులో అమలు పిటిషనులో తెలియజేసిన షెడ్యూలు దాఖలా ప్రతివాది - JDR యొక్క స్థిరాస్థిని వేలం కోరుతూ వాది DHR అమలు దాఖలు చేసియున్నందున తే24-07-2017దిని పై కోర్టులో ప్రతివాది JDR ఉదయం గం॥10-30 ని॥లకు స్వయంగా గాని, వకీలుగారి ద్వారా గాని ఆక్షేపణలు వున్న యెడల తెలియచేసికోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము చేయడమగునని యిందుమూలంగా తెలియచేయడమయినది.

షెడ్యూలు :- శ్రీకాకుళం జిల్లా రాజాం నగ పంచాయితీ పుత్సల వీధి దక్షిణ శ్రేణిలో సర్వే నెంబరు 148.8 Door No 13-157 తూ॥ప॥ 17-0 అడుగులు (5-18మీ) ఉ॥ద 90-0 అడుగులు (27.45మీ) వెరశి 1530 చదరపు అడుగులు కలిగిన రెండు అంతస్తుల బిల్డింగునకు హద్దులు 1.తూ॥ గోరు సూర్యారావు గారికి, ప్రతివాదికి మందడి గోడ 2 ద॥ పొట్టా వారికి, ప్రతివాదికి మందడి గోడ. 3. ప॥ పొట్టా సీతారామమూర్తిగారి డాబా యిల్లు మందడి గోడ 4 ఉ॥ పంచాయితీ కాలువ, CC రోడ్.

రాజాం
తే:03-07-2017

B.RAM MOHANA RAO, M.A.B.L
Advocate for Plaintiff DHR
Sri Srinivasa Law Chambers
Thana Street, RAJAM-532 127
Srikakulam Dist. (A.P)
Cell : 9866965966

**మహారాజశ్రీ రాజాం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు**

**EP 43/2015 in OS 78/2013**

ఉరిటి నాగరత్నం ...వాది DHR

బల్లా వెంకటరమణమూర్తి ...ప్రతివాది JDR

బల్లా వెంకట రమణమూర్తి S/o. లేటు వెంకట రామారావు, Door No 19-2-2/1, C/o. ఆకుల సత్యంగారి యిల్లు, వానపల్లివారి వీధి, భీమవరం, ప॥గో॥ జిల్లా

పై నెంబరు అమలులో అమలు పిటిషనులో తెలియజేసిన షెడ్యూలు దాఖలా ప్రతివాది - JDR యొక్క స్థిరాస్థిని వేలం కోరుతూ వాది DHR అమలు దాఖలు చేసియున్నందున తే24-07-2017దిని పై కోర్టులో ప్రతివాది JDR ఉదయం గం॥10-30 ని॥లకు స్వయంగా గాని, వకీలుగారి ద్వారా గాని ఆక్షేపణలు వున్న యెడల తెలియచేసికోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము చేయడమగునని యిందుమూలంగా తెలియచేయడమయినది.

షెడ్యూలు :- శ్రీకాకుళం జిల్లా రాజాం నగ పంచాయితీ పుత్సల వీధి దక్షిణ శ్రేణిలో సర్వే నెంబరు 148.8 Door No 13-157 తూ॥ప॥ 17-0 అడుగులు (5-18మీ) ఉ॥ద 90-0 అడుగులు (27.45మీ) వెరశి 1530 చదరపు అడుగులు కలిగిన రెండు అంతస్తుల బిల్డింగునకు హద్దులు 1.తూ॥ గోరు సూర్యారావు గారికి, ప్రతివాదికి మందడి గోడ 2 ద॥ పొట్టా వారికి, ప్రతివాదికి మందడి గోడ. 3. ప॥ పొట్టా సీతారామమూర్తిగారి డాబా యిల్లు మందడి గోడ 4 ఉ॥ పంచాయితీ కాలువ, CC రోడ్.

రాజాం
తే:03-07-2017

B.RAM MOHANA RAO, M.A.B.L
Advocate for Plaintiff DHR
Sri Srinivasa Law Chambers
Thana Street, RAJAM-532 127
Srikakulam Dist. (A.P)
Cell : 9866965966

**మహారాజశ్రీ రాజాం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు**

**EP 42/2015 in OS 74/2013**

బలివాడ పద్మలక్ష్మి ...వాది DHR

బల్లా వెంకటరమణమూర్తి ...ప్రతివాది JDR

బల్లా వెంకట రమణమూర్తి S/o. లేటు వెంకట రామారావు, Door No 19-2-2/1, C/o. ఆకుల సత్యంగారి యిల్లు, వానపల్లివారి వీధి, భీమవరం, ప॥గో॥ జిల్లా

పై నెంబరు అమలులో అమలు పిటిషనులో తెలియజేసిన షెడ్యూలు దాఖలా ప్రతివాది - JDR యొక్క స్థిరాస్థిని వేలం కోరుతూ వాది DHR అమలు దాఖలు చేసియున్నందున తే24-07-2017దిని పై కోర్టులో ప్రతివాది JDR ఉదయం గం॥10-30 ని॥లకు స్వయంగా గాని, వకీలుగారి ద్వారా గాని ఆక్షేపణలు వున్న యెడల తెలియచేసికోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము చేయడమగునని యిందుమూలంగా తెలియచేయడమయినది.

షెడ్యూలు :- శ్రీకాకుళం జిల్లా రాజాం నగ పంచాయితీ పుత్సల వీధి దక్షిణ శ్రేణిలో సర్వే నెంబరు 148.8 Door No 13-157 తూ॥ప॥ 17-0 అడుగులు (5-18మీ) ఉ॥ద 90-0 అడుగులు (27.45మీ) వెరశి 1530 చదరపు అడుగులు కలిగిన రెండు అంతస్తుల బిల్డింగునకు హద్దులు 1.తూ॥ గోరు సూర్యారావు గారికి, ప్రతివాదికి మందడి గోడ 2 ద॥ పొట్టా వారికి, ప్రతివాదికి మందడి గోడ. 3. ప॥ పొట్టా సీతారామమూర్తిగారి డాబా యిల్లు మందడి గోడ 4 ఉ॥ పంచాయితీ కాలువ, CC రోడ్.

రాజాం
తే:03-07-2017

B.RAM MOHANA RAO, M.A.B.L
Advocate for Plaintiff DHR
Sri Srinivasa Law Chambers
Thana Street, RAJAM-532 127
Srikakulam Dist. (A.P)
Cell : 9866965966

# ఏడవ వేతనం అమలుచేయాలని మున్సిపల్ ఉద్యోగుల గేట్ మీటింగ్



యానాం : యానాం మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి ఏడువ వేతన సంఘ సిఫార్సులను తక్షణం అమలులోకి తీసుకురావాలని మున్సిపల్ ఉద్యోగుల గేట్ మీటింగ్ నిర్వహించారు.

బుధవారం సాయంత్రం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం వద్ద గేట్ మీటింగ్ నిర్వహించి నిరసన వ్యక్తంచేశారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఏడవవేతన సంఘ సిఫార్సు అమలు జరుగతున్నప్పటికీ మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ఉద్యుగులకు మాత్రం ఇంకా ఆరవ వేతన సంఘ సిఫార్సులు అమలుజరుగుతున్నా యని అన్నారు. ఏడవ వేతన అమలుజరిగి సంవత్సరకాలం పూర్తి అయినప్పటికీ మున్సిపల్ ఉద్యోగులకు అమలు జరగడంలేదన్నారు. తక్షణం ప్రభుత్వం చర్యలు చేపట్టి ఈ ఏడవ వేతన సంఘ సిఫార్సులు అమలుచేయాలని కోరుతూ ఇన్‌చార్జి పరిపాలనాధికారి కాలే సాయి నాద్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ మేడిశెట్టి రామలింగేశ్వరరావు, జెఇలు నమ్మశివాయం, కుమార్, సబ్బతి నూకాంబరం, వై క్రిష్ణ, అర్జునరావు, చెల్లి గోపీనాధ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.


# ఇంటింటికి ఎ.సి.పి.



భీమునిపట్నం : ఆంధ్రచైతన్య పార్టీ (ఎసీపీ) భీమిలి జోన్ పరిధిలో బుధవారం ఎసిపి వ్యవస్థాపకులు కంతుభుక్త రామునాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు కె.సునీత, పార్టీ కార్యకర్తలు పాదయాత్ర ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. మా పార్టీ నియోజకవర్గం వ్యాప్తంగా ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకొని వారికి అండగా వుంటూ పోరాటం చేస్తామన్నారు. భీమిలీని మున్సిపాల్టీగా ఉంచకుండా బలవంతంగా జివిఎంసిలో చేర్చితే మీరంతా ఏరకంగా ఇబ్బంది పడుతున్నారో ఆ వివరాలు మాకు చెప్పినట్లు అయితే విలీనం కేసు కోర్టులో ఉన్నందున ఆ వివరాలను కోర్టుకు అందిస్తామన్నారు. త్రాగు నీరు అందుబాటులో లేకపోవడం, డ్రైనేజ్‌లు లేకపోవడం, రోడ్లు పాడవడం తదితర స్థానిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమలో పార్టీ అధ్యక్షులు, అధికార ప్రతినిధి కె. శ్రీనివాసు నాయకులు, కె. లావణ్య, కె. అప్పారావు, ఎన్. వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గంలో

## అభివృద్ధి కార్యక్రమాలకు రూ.3.19కోట్లు నిధులు



మైలవరం : 2017-18 సంవత్సరానికి ప్రత్యేక అభివృద్ధి మరియు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 36 పనులకు గాను రూ.3.19కోట్లు నిధులు మంజూరైట్లు ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ నిధులను 14వ ఆర్థిక సంఘం నిధులతో కలపి ఆయా గ్రామ పంచాయితీలు గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైయిన్లు మరియు కల్వర్టుల నిర్మాణం చేసుకోవచ్చని చెప్పారు. మైలవరం నియోజవకవర్గంలో మైలవరం మండలం 14 పనులకు రూ.127.50 లక్షలు, రెడ్డిగూడెం మండలం 12 పనులకు రూ.123.00లక్షలు, జి.కొండూరు మండలం 9 పనులకు రూ.68.50లక్షలు, ఇబ్రహీంపట్నం మండలం ఒక పని నిమిత్తం రూ.0.50లక్షలు వెరశి రూ.319.50లక్షలు మంజూరైనట్లు మంత్రి వివరించారు. ఈ నిధులను గ్రామాలను సర్పంచ్‌లు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సద్వినియోగం చేసుకొని గ్రామాలలో నాణ్యత తగ్గకుండా అభివృద్ధి పనులను చేపట్టాలని ఆయన సూచించారు.

# మలేరియా నివారణ వారోత్సవాల ర్యాలీ

తాళ్లరేవు : మలేరియా నివారణకు ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సహాయ మలేరియా అధికారి డానియల్ అన్నారు. మలేరియా వారోత్సవాల సందర్భంగా పిహెచ్‌సి సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తాళ్లరేవు ప్రధాన రోడ్డు మార్గాల్లో ఈ ర్యాలీ నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో, రోడ్లపై మురుగు నీరు నిల్వఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తు, కరపత్రాలు పంపిణీచేస్తు, నినాదాలు చేస్తూ చెరువుగట్టు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాసు, ఎంపిడిఓ సిహెచ్ చినబాబు, వైద్యులు శశి, రమణమూర్తులు, పిహెచ్‌సి వైద్యులు, ఎఎన్‌ఎంలు,.. ఆశా కార్యకర్తలు, హెల్త్‌సూపర్‌వేజర్‌లు, తదితరలు పాల్గొన్నారు.

# ప్రేరణ స్వచ్ఛంద సేవ సంస్థ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగ్‌ల పంపిణీ

భీమునిపట్నం : భీమునిపట్నం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ప్రేరణ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్ వందమంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కె. మంజుల, సంగీత, ఎ. శ్రీనివాసరావు, గుగ్గిళ్ల రమేష్, నక్కా రమేష్, చౌదరి సత్యరాజు, కాళ్ల సారుబాబు పాల్గొన్నారు.

# ఎస్సీ, బీసీ ఋణాలపై అవగాహన సదస్సు

భీమునిపట్నం : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎస్సీ, బీసీ ఋణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం దళితుల అభ్యునతికి అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఎస్. జగన్నాథరావు అన్నారు. అవగాహన కార్యక్రమంలో సబ్సిడీ రుణాలపై అవగాహన కల్పించారు. ఇందులో వైఎస్ ఎంపిపి సాసి నర్సింగరావు జెడ్పిటీసీ సభ్యుడు సరగడ అప్పారావు, మూలకుద్దు ఎంపిటిసి యరబాల, కృష్ణవేణి, ఎండిఒ కె. హరిప్రసాద్, విస్తరణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల జాబిత త్వరగా తయారుచేయ్యండి

పెద్దాపురం : పెద్దాపురం పరిధిలో అయామండలాల్లో గృహ నిర్మిణాల జాబితాను త్వరగా నివేదించి నిర్మాణాలను వేగవంతం చేయ్యాలని పెద్దాపురం ఆర్డీవో వి. విశ్వేశ్వరరావు ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డివిజన్‌లో గల తహశిల్దార్లు, ఎంపిడిఒలు, ఉపాధిహామీ, హౌసింగ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు. ఏడోవ తేదీ నాటికి తహశిల్దార్లు కౌలు రైతుల రుణ అర్హత కార్డులను పూర్తిచేయాలని కోరారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అధికారులు తమశాఖలకు సంబంధించి పనులు త్వరితగతిన నిర్వర్తించాలని కోరురు. ఈ సమావేశంలో పెద్దాపురం రవాణా అధికారు, పద్మాకర్, ఎస్ కృష్ణ భగవాన్ తహశల్దార్, వరహాలమ్మ ఎంపిడిఓ వసంతమాధవి హౌసింగ్, చంద్రశేఖర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతి ప్రదానం



విశాఖపట్నం : సన్‌ఫీస్ట్ వైఐపిపిఇ కార్యక్రమాన్ని ద్వారకానగర్‌లోని బిగ్‌బజార్‌లో మంగళవారం నిర్వహించారు. 50 మంది లక్కీ విన్నర్స్‌లో ఒకరైన కె. జయకు బిగ్‌బజార్ అవుట్‌లెట్‌లో లక్ష రూపాయల విలువచేసే వస్తువుల్ని తీసుకువెళ్ళా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైసా ఖర్చులేకుండా కావాల్సిన వస్తువుల్ని షాపింగ్ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఐటిసి ఫుడ్స్ డివిజన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ హేమంత్ మాలిక్ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తుల్ని అందచేసివారికి ఆనందాన్ని ఇవ్వాల న్నదే తమ లక్ష్యమన్నారు. వినియగదారుల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. అత్యున్నత భద్రతా ప్రమాణాలతో తమ ఉత్పత్తులు ఉన్నాయన్నారు.

# నాణ్యతతో కూడిన మందులు సరఫరాచేయాలి

## సుగర్ వ్యాధిగ్రస్తుల డిమాండ్

యానాం : యానాం ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా సరఫరా చేస్తున్న మధుమేహవ్యాధి నివారణకు ఇస్తున్న మందులు నాణ్యతతో కూడినవి సరఫరా చేయాలని సుగర్‌వ్యాధిగ్రస్తులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వారంలో ఒక రోజు మధుమేహవ్యాధికి వారం రోజులకు ఇస్తున్న మందులు నాణ్యతలేవని వాటివల్ల సుగర్‌వ్యాధి తగ్గడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నాసిరకం మందులు సరఫరాచేస్తూ వ్యాధిగ్రస్తులతో ఆసుపత్రి అధికారులు ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఈ మందులవలన మా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని నాసిరకం మందులు ఇవ్వడమే కాకుండా వాటిని కొనసాగించడం వైద్యులు పరిపాటిగా సాగిస్తున్నారన్నారు. రోగులకు సరైన వైద్యపరీక్షలు నిర్వహించకుండా నాసిరకం మందులను వాడమనడం ఎంతవరకు సబబుఅని ప్రశ్నించారు. ప్రైవేట్ మందుల షాపులో ఇచ్చే మందులు నాణ్యతతో ఉంటున్నాయని అవి వాడితో రోగం తగ్గుముఖం పడుతుందని అటువంటి మందులు ఎందుకు సరఫరాచేయరని ప్రశ్నిస్తున్నారు. ఈ మందుల సరఫరాలో అధికారులు అవతవకలకు పాల్పడుతున్నారన్న అనుమానం కలుగుతుందని ఆరోపించారు. ఈ నాసిరకం మందుల సరఫరాపై ప్రభుత్వం తక్షణం దర్యాప్తుజరిపి సంబంధితులపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఇవే మందులు కొనసాగిస్తే ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ విషయంపై పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యే శ్వరరావులు ఈ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# అనాతవరంలో ఉచిత వైద్య శిబిరం



అమలాపురం : ముమ్మిడివరం మండలం అనాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో బుధవారం వన మహెూత్సవం, అమలాపురం చిరంజీవ నర్సింగ్ హోమ్ అండ్ ఎమర్జన్సీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ సత్తాల నాగరాజు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా సామాజికవేత్త రాధమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం చిరంజీవ నర్సింగ్ హోమ్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ పెయ్యల పరశురాముడు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికవేత్త రాధమ్మ సేవలు అభినందనీయమని, అందరి హృదయాలలో ఆమె మంచి స్థానాన్ని సంపాదించారని అన్నారు. కార్యక్రమంలో రాధమ్మ మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలని, మంచి పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా ఉండవచ్చునని అన్నారు. తద్వారా జ్ఞాపకశక్తిని పెంపొందించుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని సూచించారు. పాఠశాల ఉన్నతికి కృషి చేస్తున్న పెయ్యల పరశురాముడును శాలువా, పూల మాలలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్తేరుకుమారి, వడ్లమాని ప్రసాద్, సత్తాల నాగరాజు, కురసాల శివ, మునుకోటి ఏసుబాబునాయుడు, దడాల మూర్తి, ఐ.మంగాదేవి, ఉపాధ్యాయులు బంగార్రాజు, సీతారాముడు, డేవిసన్, ఉదయ్‌కుమార్, రాజేశ్వరి, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన

## శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ఆర్.ఎస్.



ఆలమూరు : మండల పరిధి నవాబుపేటలో బుధవారం శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసారు. గ్రామీణ మంచినీటి పథకంలో రూ.25 లక్షలుతో నిర్మించిన వాటర్ ట్యాంకును ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్, స్త్రీ శిశు సంక్షేమ నిధులు రూ. 7లక్షలుతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభోత్సవాలు చేయగా, రూ. 4 లక్షలతో నిర్మించే గ్రామ రెవిన్యూ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసారు. అనంతరం వనం-మనం మహోత్సవాలలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఇన్‌ఛార్జ్ ఎంపిపి గుత్తుల శ్రీనివాసు, జెడ్‌పిటిసి దండంగి మమత రామారావు, సర్పంచ్ బొక్కా గురుచంద్ర స్వరూప్, ఉపసర్పంచ్ నామాల వీరవెంకట సత్యనారాయణ, ఎంపిటిసి అంగర అనితలక్ష్మి, ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశీల్దార్ కె.పద్మావతి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు సిద్ధిరెడ్డి పెద్దకాపు, రాయుడు సూరిబాబు, టిడిపి నాయకులు, కార్యదర్శులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# నామినేటెడ్ ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించిన గవర్నర్

యానాం : పుదుచ్చేరిలో అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వకుండా బిజెపీ నేతలకు నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా సిఫిర్సు చేసి రాజకీయంగా దుందుడుకు నిర్ణయం తీసుకొని అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తిన లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి మంగళ వారం రాత్రి మరో అనూహ్యమైన నిర్ణయం తీసుకొన్నారు. నామినేటెడ్ ఎమ్మెల్యేల నియామకం గురించి పుదుచ్చేరి ఎమ్మెల్యే కె. లక్ష్మీనారాయణ మద్రాసు హైకోర్టులో దాఖలుచేసిన ప్రజా ప్రయోజన వాజ్యంపై కేంద్రం అదనపు సోలిసెటర్ జనరల్ తన నిర్ణయం తెలియజేయవలసిఉంది. దీనికితోడు నామినేటెడ్ ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించడానికి స్పీకర్ వి. వైద్యలింగం ఎట్టిపరిస్థితిలోని బిజెపీకి సహకరించే పరిస్థితి కనిపించకపోవడంతో కాలయాపన జరగడం వలన కాంగ్రెస్ పార్టీకి అవకాశం దక్కే పరిస్థితి ఉంటుందని ఊహించిన కిరణ్‌బేడి నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా నియమితులయిన బిజెపి ప్రతినిధులు వి. సామినాదన్, కెజి శంకర్, సెల్వ గణపతిలతో రాత్రి 8 గంటలకు గవర్నర్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాన్ని మిడియా కవర్‌చేయడానికి అవకాశం ఇవ్వకుండా రాజ్‌నివాస్ నుంచే ఫోటోలను మీడియాకు విడుదలచేశారు. ఎన్‌ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వి. బాలన్, అశోక్ ఆనంద్, జైబాల్, బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు.

**నామినేటెడ్ ఎమ్మెల్యే నియామకంపై పార్టీల ఖండన**

బిజెపీ నేతలను నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి ఏకపక్షంగా నియమించడంపై పలుపార్టీలు ఖండించాయి. ప్రధానంగా అన్నా డిఎంకె పార్టీ నేత ఎ అంబల్‌గన్ గవర్నర్ తీరుపై తీవ్రంగా విమర్శించారు. అధికార పార్టీని పటించుకోకుండా బిజెపీకి నామినేటెడ్ పోస్టులు ఇవ్వడంద్వారా ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టించారని పుదుచ్చేరిలో ప్రజాస్వామ్యాన్ని నెలమట్టం చేశారని దుయ్యబట్టారు.

ఈ నియమకాల ద్వారా కేంద్రం పుదుచ్చేరిలో ప్రజాస్వామ్యాన్ని హత్య చేసిందన్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కాదని కిరణ్‌బేడి వ్యవహరించిన తీరు రాజ్యాంగ ఉల్లంఘనకిందకు వస్తుందని తక్షణం కిరణ్‌బేడిని వెనుకకు పంపించాలని డిఎంకె ఎమ్మెల్యే ఆర్ శివ అన్నారు. పుదుచ్చేరిలోని నియంత్రుత్వం రాజ్యమేలుతుందన్నారు. ప్రజాస్వా మ్య సుత్రాలకు ఈ నియామకం విరుద్ధం అని సిపిఐ, సిపిఎం ప్రతినిధులు, ఆర్ విశ్వనాధన్, ఆర్. రాజయంగం విమర్శించారు. ఈ నియమకాలపై కాంగ్రెస్ పార్టీ మద్రాసు హైకోర్టులో వేసిన ప్రజా ప్రయోజన వాజ్యం తీర్పు రావలసి ఉంది.

# రౌతులపూడి సమస్యలు వెంటనే పరిష్కరించండి

## జెడ్‌పి సమావేశంలోఎంపీపీ సూర్య బాస్కర్



కాకినాడ : రౌతులపూడి మండలంలో అపరిస్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల ప్రజాపరిషత్ అధ్యక్షు లు యిటంశెట్టి సూర్య బాస్కరరావు డిమాండ్ చేశారు. బుధవారం కాకినాడ జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ రౌతులపూడి మండలంలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్టాడుతూ 2000లో రౌతులపూడి మండలం గా ఏర్పడినప్పటికీ ఇప్పటి వరకూ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయలేదన్నారు.అలాగే విద్యుత్ సెక్షన్ ఆఫీస్ లేకపోవడంతో పలు ఇబ్బందులు పడుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మండలంలో ఆర్అండ్‌బి,పంచాయితీరాజ్ రోడ్లు పూరి ద్వంసమయ్యాయని, ఎస్.అగ్రహారం నుండి రౌతులపూడి, ఎస్ అగ్రహారం నుండి ఎల్‌ఆర్ పాలెం మీదుగా బలరాంపురం, శంఖవరం నుండి రౌతులపూడి , రాజారంశివారు రౌతుపూడి నుండి మెరకచామవరం రోడ్లను వెంటనే నిర్మిం చాలన్నారు. శిధిలమైన పంచాయితీ రాజ్ రోడ్లను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణపనులను వెంటనే ప్రారంభించాలని ఎంపీపీ డిమాండ్ చేశారు. రౌతులపూడి మండల సమప్యల పై బాస్కరబాబు సభలో వ్యంవహరించి నతీరు అందరినీ ఆకర్షించింది.

ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చిన రాజప్ప, ఎమ్మెల్సీ రెడ్డిసుబ్రహ్మణ్యం,జెసి2 రాధాకృష్ణ మూర్తి, ఎంపి తోట నరసింహం, ఆయా నియో జకవర్గాల ఎమ్మెల్యే లు,జెడ్‌పిటిసిలు, ఎంపీపీ లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చిత్రభాను

# ఎన్టీఆర్ 'బిగ్‌బాస్'కు స్టార్ గ్లామర్..








యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ తొలిసారి బుల్లితెరపై ఎంట్రీ ఇస్తూ చేస్తున్న రియాలిటీ షో బిగ్‌బాస్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. హిందీ వెర్షన్‌లో ఈ కార్యక్రమానికి బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఆ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా విశేష ఆదరణ ఉంది. ఈ కార్యక్రమానికి ప్రస్తుతం దక్షిణాదికి విస్తరిస్తున్నారు. తమిళంలో హోస్ట్‌గా విలక్షణ నటుడు కమల్ హాసన్ చేస్తుండగా, తెలుగులో ఆ అవకాశం జూనియర్ ఎన్టీఆర్‌కు వచ్చింది. అయితే ఈ కార్యక్రమంలో పాల్గొనే వారి పేర్లను తాజాగా స్టార్ మా టెలివిజన్ చానెల్ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారి జాబితాలో ప్రముఖ నటుడు, రచయిత పోసాని క ృష?మురళి, సదా, స్నేహ, రంభ, మంచు లక్ష్మి తదితరుల పేర్లు ఉన్నట్టు వెల్లడించారు. ఈ తారల పేర్లు బయటకు రావడంతో బిగ్‌బాస్ తెలుగు వెర్షన్‌కు మరింత క్రేజ్ పెరిగింది. ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా యంగ్ టైగర్ ఎన్టీఆర్ వ్యవహరిస్తున్నారనే వార్త బయటకు రాగానే తెలుగు టెలివిజన్ రంగానికి కొత్త క్రేజ్ వచ్చినట్టయిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. టాలీవుడ్‌లో పోసాని క ృష?మురళిది ప్రత్యేకమైన శైలి. మాటల రచయితగా పరిశ్రమలోకి వచ్చిన పోసాని ఆ తర్వాత నటుడిగా, దర్శకుడి, నిర్మాతగా మారారు. ప్రస్తుతం టాలీవుడ్ కమెడియన్, క్యారెక్టర్ ఆరిస్ట్‌లో పాపులర్ అనే ముద్ర ఉంది. టెలివిజన్ రంగంలో జీ చానెల్లో బతుకు జట్కా బండి అనే కార్యక్రమంలో హోస్ట్‌గా ఉన్నారు. ఎన్టీఆర్ హోస్ట్‌గా ఉన్నారనే అంశంతో ఆయన బిగ్‌బాస్‌కు పోసాని ఒకే చెప్పినట్టు సమాచారం. బిగ్‌బాస్‌లో మరో పార్టిసిపెంట్ సినీ నటి సదా. దక్షిణాదిలో సక్సెస్ ఫుల్ చిత్రాల్లో కనిపించింది. ప్రస్తుతం ఈటీవీలో ఢీ అనే డ్యాన్స్ కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఆమె కుదుర్చుకొన్న నాలుగు సంవత్సరాల కాంట్రాక్టు ముగిసింది. ఈ నేపథ్యంలో బిగ్ బాస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఒకే చెప్పినట్టు సమాచారం. తెలుగు చిత్రాల్లో హోమ్లీ హీరోయిన్‌గా రాణించిన స్నేహ కూడా బిగ్‌బాస్‌లో పాల్గొనున్నారు. ఆమె నటించిన చిత్రాలు దక్షిణాదిలో చాలా సక్సెస్‌గా నిలిచాయి. పలు భాషల్లో అగ్రహీరోల సరసన ఆమె నటించిన ఘనత ఉంది. స్నేహ పాల్గొనడం ద్వారా బిగ్‌బాస్‌కు మంచి క్రేజ్ వచ్చే అవకాశం ఉంది. బిగ్‌బాస్‌లో పాల్గొనే అగ్రతారల్లో రంభ ఒకరు కావడం మరో విశేషం. యమదొంగ చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్‌తో ప్రత్యేకమైన పాటలో కూడా నర్తించింది. చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్ లాంటి అగ్రహీరోల సరసన నటించి మెప్పించింది. అదుతేమైన టాలెంట్ ఉన్న సీనియర్ హీరోయిన్లలో రంభ ఒకరు. రంభ గ్లామర్ బిగ్‌బాస్‌కు అదనపు ఆకర్షణగా మారే అవకాశం ఉంది. టాలీవుడ్‌లో స్టార్ సెలబ్రిటీ స్టేటస్ ఉన్న యాక్టర్లలో మంచు లక్ష్మి ఒకరు. సినీ నటిగా, యాంకర్‌గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులు. బిగ్‌బాస్‌లో మంచు లక్ష్మి పాల్గొనడం ప్లస్ పాయింట్ అని చెప్పవచ్చు. మంచు లక్ష్మీతోపాటు గ్లామర్ ఉన్న స్టార్లు పాల్గొనడం ద్వారా బిగ్ బాస్ ఓ రేంజ్‌లో ఉండే అవకాశం కనిపిస్తున్నది. ఎన్టీఆర్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న తెలుగు బిగ్‌బాస్ రియాలిటీ షో జూలై 15వ తేదీన ప్రారంభం కానున్నది. ఈ కార్యక్రమంలో 12 మంది సెలబ్రిటీలు పాల్గొంటారు. దాదాపు 70 రోజులు పెద్ద భవనంలో కలిసి ఉంటారు. ఈ భవనం చుట్టూ 70 కెమెరాలు అమర్చారు.







# తప్పుడు వార్తలు రాశారు: రవితేజ వాదన!




తన రక్తం పంచుకుపుట్టిన తమ్ముడు భరత్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే కనీసం చివరి చూపు కూడా చూడలేదు, అంత్య క్రియలకు హాజరు కాలేదు. ఆసుపత్రి నుండి నేరుగా స్మశానానికే మ ృతదేహాన్ని తరలించి అనాద శవంలా దహనం చేవారు. తలకొరివి కూడా ఎవరో క్యారెక్టర్ ఆర్టిస్టుతో పెట్టించారు....అనే. విమర్శలపై రవితేజ స్పందించారు. బుధవారం భరత్ పెద్దకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవితేజను మీడియా వారు ప్రశ్నించారు. మీడియా ప్రశ్నలతో రవితేజ కాస్త ఇబ్బంది పడ్డాడు. ఎవరో బయటి వ్యక్తి, క్యారెక్టర్ ఆర్టిస్టుకు రూ. 1500 ఇచ్చి తలకొరివి పెట్టించామనే వార్తల్లో నిజం లేదని, ఇది పూర్తిగా అవాస్తవమని రవితేజ స్పష్టం చేశారు. తన తమ్ముడు రఘు, బాబాయ్ అంత్యక్రియలు దగ్గరుండి చూసుకున్నారని తెలిపాడు.తమ్ముడిని ప్రాణం లేకుండా చూడటం ఇష్టం లేకనే తాను, అమ్మ, ఇతర కుటుంబ సభ్యులమెవరూ రాలేదని, తమ మదిలో అతడి ఇమేజ్ ఎప్పుడూ హ్యాపీగా ఉండిపోవాలనే ఇలా చేశామని రవితేజ తెలిపారు. భరత్ మరణించిన మర్నాడు షూటింగుకు హాజరు కాలేదు. ఆ తర్వాతి రోజు వెళ్లిన మాట వాస్తవమే. సినిమా అంటే ఓ పాతిక మంది ఆర్టిస్టుల కాంబినేషన్లో షూటింగ్ ఉంటుంది. అది మిస్సయితే మళ్లీ ఎప్పుడో గానీ కుదరదు, షూటింగుకు ఇబ్బంది కలిగించడం ఇష్టం లేకనే వెళ్లానని రవితేజ తెలిపారు. షూటింగ్ లొకేషన్లో కాస్త నవ్వుతూ కనిపించినా, ఫోటోలకు ఫోజులు ఇచ్చినా అది కేవలం పైకి కనిపించేది మాత్రమే..... తమ్ముడు మరణించిన బాధ లోన ఉంటుందని రవితేజ తెలిపారు. అయితే రవితేజ మీడియా తీరును తప్పుబట్టడంతో కొందరు విలేకరులు తమ ప్రశ్నలదాడితో రవితేజను బెదరగొట్టారు. మా వద్ద ప్రూఫ్స్ ఉన్నాయి, మీరు చేసిన పనిని కప్పిపుచ్చుకోవాలని చూడొద్దు అని గట్టిగా మాట్లాడటంతో.... రాంగ్ న్యూసులు రాసే ముందు ఒక్కసారి ఆలోచించుకోండి అంటూ రవితేజ అక్కడి నుండి వెళ్లిపోయారు.



## 100 కోట్లతో

# పవన్ కల్యాణ్ సినిమా..



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, సెన్సేషనల్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకొంటున్నది. పవన్ కెరీర్‌లో గతంలో మునుపెన్నడూ లేని విధంగా భారీ సెట్టింగులు, హంగులు, ఆరాటోలతో ఈ సినిమా రూపుదిద్దుకొంటున్నది. ఈ చిత్రం కోసం భారీగా ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికే రామోజీ ఫిలిం సిటీలో భారీ సెట్‌ను వేశారు. ఈ సినిమా షూటింగ్ కోసం పవన్, చిత్ర యూనిట్ విదేశాలకు వెళ్తున్నట్టు సమాచారం.

ఇప్పటివరకు పవన్, త్రివిక్రమ్ సినిమా దాదాపు 60 శాతం పూర్తయింది. ఈ చిత్రం షూటింగ్ అంతా హైదరాబాద్‌లోనే చేశారు. కానీ మిగితా కొంత మొత్తాన్ని తెరకెక్కించేందుకు చిత్ర యూనిట్ బల్గేరియాకు వెళ్తున్నట్టు సమాచారం. ఇప్పటికే బల్గేరియాలో కొన్ని ప్రాంతాలను త్రివిక్రమ్ ఎంపిక చేసినట్టు తెలుస్తున్నది. జల్సా, అత్తారింటికి దారేది చిత్రాల విజయం తర్వాత పవన్, త్రివిక్రమ్ కాంబినేషన్ హ్యాట్రిక్ కోసం సిద్ధమవుతున్నది. కథాకు తగినట్టుగా సినిమాను చాలా రిచ్‌గా తెరకెక్కిస్తున్నారు. సినిమాపై భారీ అంచనాలు నెలకొనడంతో నిర్మాత కూడా వెనుకాడకుండా డబ్బును నీళ్లలా ఖర్చు పెడుతున్నట్టు తెలుస్తున్నది. పవన్, త్రివిక్రమ్ సినిమా కోసం రూ.100 కోట్లు కేటాయించినట్టు సమాచారం. అదే నిజమైతే పవన్ కెరీర్ అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా త్రివిక్రమ్ సినిమా కానున్నది. ఈ చిత్రం కోసం రామోజీ ఫిలిం సిటీలో వేసిన సెట్ టాక్ ఆఫ్ ధి ఇండస్ట్రీగా మారింది.

కథ కోసం దుబాయ్‌లో ఉండే భారీ భవనం సెట్‌ను వేయడం విశేషం. దుబాయ్‌లో అత్యంత సంపన్నులు ఉండే ప్రాంతానికి సంబంధించిన సెట్ కోసం రూ.1.5 కోట్లు ఖర్చు చేసినట్టు తెలుస్తున్నది. నిర్మాత రాధాక ృష? ఏమాత్రం రాజీ పడటం లేదనేది ప్రస్తుతం టాక్.

# మంచి లక్షణాలున్న అబ్బాయ్!



నందమూరి కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ఎంఎల్ఏ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమా ద్వారా ఉపేంద్ర మాధవ్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మంచి లక్షణాలున్న అబ్బాయ్ అని ఉపశీర్షిక. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ కథానాయిక. లక్ష్మీకల్యాణం తరువాత కల్యాణ్‌రామ్‌తో కాజల్ కలిసి నటిస్తున్న చిత్రమిది. బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై కిరణ్‌రెడ్డి, భరత్ చౌదరి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బుధవారం హీరో కల్యాణ్‌రామ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్‌లో జెంటిల్‌మన్ లుక్‌తో కనిపిస్తున్నాడు కల్యాణ్‌రామ్. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో వుంది.

# అందుకే దేశం విడిచి పారిపోయాను: ఇలియానా

ఒకప్పుడు సౌతలో టాప్ హీరోయిన్‌గా తన హవా కొనసాగించిన ఇలియానా... తర్వాత బాలీవుడ్ వైపు అడుగులు వేసి అక్కడ కూడా అవకాశాలతో దూసుకెలుతోంది. బాలీవుడ్లో సీనియర్ హీరోలైన అక్షయ్ కుమార్, అజయ్ దేవగన్ తదితరులతో పాటు.... నెక్ట్స్ జనరేషన్ హీరోలు వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, మిడిల్ జనరేషన్ హీరోలు రణబీర్ కపూర్, షాహిద్ కపూర్ లాంటి వారితో నటించిన ఏకైక నటి ఇలియానా. అంతే కాకుండా సౌత్ లో దాదాపు అందరు టాప్ హీరోలతో ఆమె నటించింది. ప్రస్తుతం బాలీవుడ్లో సంత ృప్తికరంగా కెరీర్ కొనసాగిస్తున్న ఇలియానా.... ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడించింది. 15 ఏళ్ల వయసులోనే తాను హీరోయిన్‌గా అవకాశం వచ్చిందని తెలిపారు. 15 ఏళ్ల వయసులోనే మోడల్ గా కెరీర్ ప్రారంభించాను. ఆ సమయంలో కొన్ని చెత్త యాడ్స్ కూడా చేశాను. సినిమా అవకాశాలు రావడంతో మోడలింగ్ మానేశాను. 15 సంవత్సరాల వయసున్నపుడే తెలుగులో తొలి ఆఫర్(దేవదాసు) వచ్చింది అని ఇలియానా తెలిపారు. తొలి అవకాశం వచ్చినపుడు తనకు తెలుగు బాష రాదని, యాక్టింగ్ సరిగా రాదని చెప్పానని.... అయితే వారే మ్యానేజ్ చేసుకుంటామని చెప్పారని. తొలి సినిమా షూటింగ్ అమెరికాలో అని చెప్పడంతో అమెరికా వెళ్లొచ్చనే కారణంతోనే ఒప్పుకున్నట్లు ఇలియానా తెలిపారు. ఆ తర్వాత తనకు ఇంత ఆదరణ లభిస్తుందని ఊహించలేదన్నారు.





విశాఖ నగర శాంతిభద్రతల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్-1గా బాధ్యతలు స్వీకరించిన డా॥కె.ఫకీరప్పా, ఐపిఎస్

## ఆగస్టు 1 నుంచి గీతంలో ఉచిత సర్టిఫికేట్ కోర్సులు

ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సుశీల్ మిట్టల్ చే బోధన

విశాఖపట్నం : ఈ ఏడాది ఆగస్టు 1వ తేది నుంచి గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఆధ్వర్యంలో ఉచిత సర్టిఫికేట్ కోర్సులను నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఇన్‌ఛార్జి డైరక్టర్ డాక్టర్ బి.నళిని తెలిపారు. 20 రోజుల పాటు నిర్వహించే కోర్సులలో భాగంగా "హిందూ ఇంటలెక్చ్యువల్ హిస్టరీ అండ్ ఐడియాస్" అనే అంశంతో పాటు గాంధియన్ థాట్ అండ్ ప్రాక్టీస్" అనే అంశం పైన ప్రముఖ తత్వవేత్త, గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ గౌరవ ప్రొఫెసర్, అమెరికాలోని జేమ్స్ మెడిసన్ యూనివర్సిటి ప్రొఫెసర్ డాక్టర్ సుశీల్ మిట్టల్ తరగతులను బోధిస్తారని పేర్కొన్నారు.

ఆగస్టు 1వ తేది నుంచి 20 వ తేది వరకు ఆదివారం మినహా అన్ని రోజుల్లోనూ ప్రతి రోజు సాయంత్రం 5 గంటలకు ఈ తరగతులు ప్రారంభమవు తాయని తెలిపారు.

ఈ ఉచిత సర్టిఫికేట్ కోర్సులలో ప్రవేశం పొందగోరే వారికి ఏ విధమైన వయో పరిమితి లేదని అయితే జులై 20వ తేది లోగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు.

ఈ కోర్సులకు సంబంధించిన మరింత సమాచారం కోసం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఫోన్ నెంబర్: 0891-2840317 ను సంప్రదించవచ్చునని, పేర్ల నమోదుకు ఆసక్తి గలవారు తమ వివరాలను director_sgs@gitam.edu కు మెయిల్ చేయవచ్చునని తెలిపారు.

## ఇజ్రాయెల్ పువ్వుకి మోదీ పేరు



ఇజ్రాయెల్: ఇజ్రాయెల్ దేశానికి చెందిన ఓ పువ్వుకి భారత ప్రధాని నరేంద్ర మోదీ పేరు పెట్టారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం ఆయన ఇజ్రాయెల్ చేరుకున్న సంగతి తెలిసిందే. ఆ దేశాన్ని సందర్శించిన తొలి ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

ఈ సందర్భంగా ఇజ్రాయెల్‌లో ప్రసిద్ధిచెందిన క్రైసాంతిమమ్ పువ్వుకి మోదీ పేరు పెట్టారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ప్రభుత్వం అధికారిక ట్విటర్ ద్వారా వెల్లడించింది. మోదీ ఇజ్రాయెల్ చేరుకున్న అనంతరం ఆ దేశ ప్రధాని బెంజమిన్ నేతన్యాహుతో కలిసి డాంజిగర్ పూలతోటను సందర్శించారు.

డాంజిగర్ దేశంలోనే అతిపెద్ద ఫ్లోరికల్చర్ కంపెనీ. దాదాపు 80,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ పూలతోట ఉంది. దీనిని 1963లో జెరూసలెంకి 56 కిమీల దూరంలో ఉన్న మోషావ్ మిష్మార్ హషివ ప్రాంతంలో కట్టించారు.

## కోహ్లీసేనతో పోరుకు గేల్ సిద్ధం




కింగ్‌స్టన్: భారత్-వెస్టిండీస్ మధ్య ఏకైక టీ20 జులై 9న జమైకాలో జరగనుంది. ఏకైక టీ20లో భారత్‌తో తలపడే విండీస్ జట్టును బోర్డు తాజాగా ప్రకటించింది. ఈ జట్టులో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ క్రిస్ గేల్‌కు చోటు దక్కింది. అఫ్గానిస్థాన్‌తో ఈ మధ్య విండీస్ మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడింది. ఆ సిరీస్‌లో గేల్‌కి స్థానం దక్కలేదు. ప్రస్తుతం లెండిల్ సిమన్స్ స్థానంలో క్రిస్ గేల్‌ను ఎంపిక చేసినట్లు వెస్టిండీస్ క్రికెట్‌బోర్డు చీఫ్ సెలక్టర్ బ్రోనే తెలిపారు.

అఫ్గానిస్థాన్‌తో జరిగిన సిరీస్‌లో సిమన్స్ 6, 17, 16 పరుగులు సాధించాడు. దీంతో అతని ప్రదర్శన పట్ల అసంతృప్తిగా ఉన్న విండీస్ బోర్డు భారత్‌తో జరిగే ఏకైక టీ20 కోసం ఎంపిక చేసిన జట్టులో సిమన్స్‌ను తప్పించి గేల్‌కు చోటు కల్పించింది. టీ20 విభాగంలో గేల్‌కి ఎంతో అనుభవం ఉందని, గేల్‌ని జట్టులోకి తీసుకోవడంతో జట్టు పటిష్ఠంగా ఉందని బ్రోనె చెప్పారు. ఏకైక టీ20 జరిగేది గేల్ స్వస్థలం జమైకాలోనే. గేల్ విండీస్ తరఫున ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లాండ్‌పై ఆడాడు. ఆ తర్వాత టీ20 ఆడటం ఇదే.

విండీస్ జట్టు: కార్లస్ బ్రాత్‌వైట్(కెప్టెన్), శామ్యూల్ బద్రీ, రాన్స్‌ఫోర్డ్ బీటన్, క్రిస్ గేల్, ఎవిన్ లూయిస్, జాసన్ మహ్మద్, సునీల్ నరైన్, కీరన్ పొలార్డ్, రోమన్ పావెల్, మార్లన్ శామ్యూల్, జీరోమ్ టైలర్, చాడ్‌విక్ వాల్టన్ (వికెట్‌కీపర్), కెస్రిక్ విలియమ్స్.

## రవిశాస్త్రికి ప్రధాన పోటీ వీరే..



దిల్లీ: భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ పదవికి టీమిండియా మాజీ డైరెక్టర్ రవిశాస్త్రి దరఖాస్తు పంపిన విషయం తెలిసిందే. వీరేంద్ర సెహ్వాగ్, టామ్ మూడీ, ఫిల్ సిమన్స్, రిచర్డ్ పైబస్, దొడ్డా గణేశ్, లాల్‌చంద్ రాజ్‌పుత్ కూడా కోచ్ పదవికి రేసులో నిలిచారు. తాజాగా భారత జట్టు మాజీ సారథి సునీల్ గావస్కర్... కోచ్ పదవి రవిశాస్త్రికే దక్కే అవకాశాలున్నాయని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. అయితే రవిశాస్త్రి-విదేశీ కోచ్‌ల మధ్య తీవ్ర పోటీ నెలకొందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎందుకంటే.. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకి కోచ్‌గా బాధ్యతలు అందించాడు టామ్ మూడీ. అతను శ్రీలంక జట్టుకి కోచ్‌గా వ్యవహరించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో చాలా ఏళ్లు కొనసాగిన టామ్ మూడీకి అపారమైన అనుభవం ఉంది. ఐపీఎల్ ద్వారా భారత ఆటగాళ్లను అతను ప్రత్యక్షంగా గమనించిన అనుభవం కూడా ఉంది. అతను ఈ పదవికి పూర్తి అర్హుడు అని వివిధ దేశాలకు చెందిన మాజీ క్రికెటర్లు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ తర్వాత పోటీ విండీస్‌కి చెందిన ఫిల్ సిమన్స్ నుంచి. విండీస్ జట్టు టీ20 ప్రపంచ కప్ సాధించడంలో ఫిల్ కీలకపాత్ర పోషించాడు. జింబాబ్వే, ఐర్లాండ్ జట్లకు అతను కోచ్ బాధ్యతలు అందించిన అనుభవం ఉంది. సిమన్స్ ఆధ్వర్యంలో ఎందరో యువ ఆటగాళ్లు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే.

ఆ తర్వాత పోటీదారుడు దక్షిణాఫ్రికాకు చెందిన రిచర్డ్ పైబస్. పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లకు పైబస్ కోచ్‌గా వ్యవహరించాడు. అంతేకాకుండా పలు డొమిస్టిక్ సర్క్యూట్‌లోని జట్లకు పైబస్ పని చేశాడు. అతని హయాంలో జట్లు కీలక విజయాలు సాధించాయి. ఆటగాళ్లలో స్ఫూర్తి నింపడంలో పైబస్‌కు తనదైన ప్రత్యేకత ఉంది. దీంతో రవిశాస్త్రికి విదేశీ కోచ్‌ల నుంచి పోటీ తీవ్రంగానే ఉండవచ్చని అంటున్నారు. భారత జట్టు సారథి కోహ్లీ.. రవిశాస్త్రికి తన మద్దతిచ్చినట్లు గతంలో వార్తలు వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణకు బీసీసీఐ జులై 9 వరకు గడువు ఇచ్చింది. గంగూలీ, సచిన్, లక్ష్మణ్‌తో కూడిన క్రికెట్ సలహా మండలి జులై 10న దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి కోచ్ ఎవరో తేల్చనుంది.

## 'ఓటుకు నోటు' పరిశీలనకు సుప్రీం గ్రీన్‌సిగ్నల్



న్యూఢిల్లీ: తమిళనాడు అసెంబ్లీలో బలపరీక్షలో గెలిచేందుకు ఎమ్మెల్యేలను డబ్బు, బంగారం ఎర చూశారంటూ వెలుగుచూపిన స్టింగ్ ఆపరేషన్ వ్యవహారం మరో మలుపు తిరిగింది. ఈ వ్యవహారాన్ని పరిశీలించేందుకు సుప్రీం కోర్టు బుధవారం నాడు అంగీకరించింది. అయితే ఏ తేదీన దీనిపై విచారణ జరపనుందనేది కోర్టు ఇంకా నిర్ధారించలేదు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి గత ఫిబ్రవరిలో విశ్వాసపరీక్ష ఎదుర్కోవలసి వచ్చింది. ఆయనకు మద్దతివ్వాలంటూ శశికళ వర్గం ఎఐఎడీఎంకే ఎమ్మేలకు నగదు, బంగారం ఆశ చూపినట్టు ఓ ఆంగ్ల ఛానెల్ నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో వెలుగుచూసింది. నాటి విశ్వాసపరీక్షలో 122 మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో పళనిస్వామి గెలిచారు. శశికళ వర్గం తనకు రూ.2 కోట్ల నుంచి 6 కోట్లు ఇవ్వజూపిందంటూ ఓపీఎస్ వర్గానికి చెందిన సౌత్ మదురై ఎమ్మెల్యే శరవణన్ స్టింగ్ ఆపరేషన్‌లో వెల్లడించడం తమిళ రాజకీయాలను కుదిపేసింది.

## పార్టీ నేతలతో వైఎస్ జగన్ కీలక భేటీ



హైదరాబాద్: వైఎస్సార్ సీపీ అన్ని జిల్లాల అధ్యక్షులు, పరిశీలకులు, పార్టీ నేతలతో అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం సాయంత్రం సమావేశమయ్యారు. పార్టీ ప్లీనరీ ఏర్పాట్లు, పార్టీ బలోపేతంపై చర్చించారు. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌ను ఈ సందర్భంగా పార్టీ నాయకులకు జగన్ పరిచయం చేశారు. విజయవంతమైన రాజకీయ వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ పేరుగాంచారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోదీని, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్‌ను విజయపథాన నడిపించడంతో ఆయన కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. కాగా, జులై 8, 9 తేదీల్లో వైఎస్సార్ సీపీ ప్లీనరీని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న పన్నెండు ఎకరాల స్థలంలో ప్లీనరీ నిర్వహించనున్నారు. దాదాపు 30వేల మంది ప్రతినిధులు వస్తారని అంచనా వేస్తున్నారు. ప్లీనరీ నిర్వహణ కోసం మొత్తం 18 కమిటీలు ఏర్పాటు చేశారు.

## దోమల నివారణ ద్వారా మలేరియా, డెంగ్యూ పై దృష్టి కేంద్రీకరించాలి



విశాఖపట్నం, జూలై 5 :- దోమల వ్యాప్తి నివారంచడం ద్వారా మలేరియా, డెంగూ వ్యాధులు పై దృష్టి సారించి ప్రబలకుండా చర్యలు తీసుకొంటున్నట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. తనఛాంబర్‌లో బుధవారం ఆయన పత్రికా సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్వరాలపై సమాచారం ఉంటే జివియంసి టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 కు ఫోన్ చేసి సమాచారం , ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మలేరియా నివారణకు ప్రజారోగ్య, మలేరియా సిబ్బందికి అదనంగా 150 మందిని మలేరియా గుర్తింపు ఏంటి లార్వెల్ ఆపరేషన్స్ నిమిత్తం మంజూరు చేసినట్లు వివరించారు. ప్రజలు ఇంటి పరిసరాలు, రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తి నిరోదించవచ్చునని అభిలషించారు. రాష్ట్రంలో డ్రెయిన్ల కాలువలలో పూడికతీతలు చేపట్టిన నగరంగా విశాఖ స్థానం పొందినట్లు పేర్కొన్నారు. ప్రతి శనివారం దోమలపై దండయాత్ర కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలను, విద్యార్థులను చైతన్యవంతం చేయడానికి ర్యాలీలు, ప్రదర్శనలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

రూ.79 కోట్ల ఆస్తిపన్ను సేకరణ :- జూన్ 30 వరకు రూ.79 కోట్ల ఆస్తిపన్నును సేకరించినట్లు కమిషనర్ వెల్లడించారు. అందుకు సహకరించిన విశాఖ వాసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నీటి పన్నును కూడా రెగ్యులర్‌గా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. చెట్ల పెంపకం, పచ్చదనం పై స్పందిస్తూ 2016 లో 50 వేల మొక్కలను వేశారని, ప్రస్తుతం గ్రీన్ బెల్ట్, సెంట్రల్ మీడియన్స్‌లో అన్ని జోన్లలో 25వేల మొక్కలు నాటనున్నట్లు వెల్లడించారు. ప్రజలు వారి వాకిట మొక్కలు నాటి పోషించాలని, వారికి దగ్గరలోని జివియంసి మొక్కలపై కూడా శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.

జివియంసి పరిధిలో పాడుపడిన, భవనాలు, గృహాల తొలగింపుకు చర్యలు తీసుకొంటున్నట్లు వెల్లడించారు. చిలకపేట పాడుపడిన కాలనీకి చెందిన 68 గృహాల వారికి నూతనంగా గృహాలు నిర్మించనున్నట్లు వివరించారు. తాత్కాలికంగా ఆయా కుటుంబాల వారికి వసతి ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని 31 పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా మార్చడానికి నిర్ణయించారని, వాటిలో 6 పాఠశాలల్లో డిజిటల్ ఎక్విప్‌మెంట్ అమర్చారని, రెండు పాఠశాలల్లో రెండు రోజుల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

స్మార్ట్ సిటీలో భాగంగా 22 జివియంసి భవనాలను సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధమైనట్లు వెల్లడించారు.

ఆర్.డబ్ల్యుఏలు ప్రజలు రెయిన్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ఏర్పాటు ద్వారా భూగర్భ జలాలు పెంపొందింపచేయడానికి ఆర్.డబ్ల్యు.హెచ్.యస్ లను ఏర్పాటు చేయడం ద్వారా నగరంలో త్రాగునీటి సమస్య రాకుండా చూడవచ్చునని అభిలషించారు.

## డ్రగ్స్ మాఫియాపై నెల రోజులుగా దర్యాప్తు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో సాగుతున్న డ్రగ్స్ మాఫియా కార్యకలాపాలపై నెల రోజులుగా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని.. పది రోజులు నుంచి చర్యలు చేపట్టామని అబ్కారీ శాఖ డైరెక్టర్ అకున్ సబర్వాల్ తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నగరంలో సుమారు వెయ్యి మందికి పైగా ఈ కేసుతో సంబంధం కలిగి ఉన్నారని తెలిపారు. డ్రగ్స్ వినియోగిస్తున్న విద్యార్థుల పేర్లు గానీ... వారు చదువుతున్న పాఠశాలల పేర్లు గానీ తాము వెల్లడించలేదని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ కేసును సునిశితంగా దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. చాలా పాఠశాలల్లో విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలైనట్లు ఉపాధ్యాయులకు తెలియదన్నారు.

పిల్లల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని.. విద్యార్థుల్లో వచ్చే మార్పులను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. తోటి స్నేహితుల ఒత్తిడి, ఇంట్లో ఒంటరితనం వల్ల కొందరు పక్కదారి పట్టే అవకాశం ఉందన్నారు.

### డ్రగ్స్ కేసులో మరొకరు అరెస్ట్

డ్రగ్స్ కేసులో ఎక్సైజ్ అధికారులు బుధవారం మరొకరిని అరెస్ట్ చేశారు. హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థ నడుపుతున్న బెండెన్ బెన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిఖిల్ శెట్టి, కెల్విన్, బెండెన్‌లు కలిసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేశామని.. 27 కళాశాలలు, 26 పాఠశాలలు, సినీ, వ్యాపార రంగాల ప్రముఖులకు నోటీసులు జారీ చేసినట్లు అకున్ సబర్వాల్ తెలిపారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com